పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం


Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 148 | శుక్రవారం 13-3-2026 | పేజీలు 12 | వెల 5/-

## రూల్స్ ప్రకారమే లోక్‌సభ నిర్వహణ

**వాటిని దాటి మాట్లాడే ప్రత్యేక అధికారం ఎవరికీ లేదు**

**లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వెల్లడి**



**న్యూఢిల్లీ, మార్చి 12: మీడియా టుడే**

లోక్‌సభ నిర్వహణ కేవలం నిబంధనల ఆధారంగానే జరుగుతుందని స్పీకర్ ఓం బిర్లా స్పష్టం చేశారు. వాటిని అతిక్రమించి మాట్లాడే విశేష అధికారం ఏ సభ్యుడికీ ఉండదని తేల్చి చెప్పారు. తనపై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయిన అనంతరం ఆయన గురువారం తొలిసారిగా లోక్‌సభకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభాపతి స్థానం ఏ ఒక్క వ్యక్తికో చెందినది కాదని అన్నారు. అది సభ గౌరవానికి సంబంధించినదని తెలిపారు. సభ నిర్వహణ విషయమై స్పష్టమైన నిబంధనలు, విధివిధానాలు ఉన్నాయని, ఎవరికి నచ్చినా నచ్చకపోయినా వాటి ఆధారంగానే కార్యకలాపాలు జరుగుతాయని చెప్పారు. నిజాయితీగా, నిష్పక్షపాతంగా విధి నిర్వహణను కొనసాగిస్తానని స్పీకర్ ప్రకటించారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాం??ధీకి తగినంత సమయం ఇవ్వలేదంటూ చర్చ సందర్భంగా కొందరు సభ్యులు చేసిన ఆరోపణలకు వివరణ ఇచ్చారు. ఏ విషయం అంటే ఆ విషయంపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతామంటే అనుమతించబోమని అన్నారు.

## మళ్లీ కాంగ్రెస్ పార్టీదే అధికారం: మహేశ్‌గౌడ్

**హైదరాబాద్, మార్చి 12 మీడియా టుడే**



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీదే మళ్లీ అధికారం అని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ నాలుగు ముక్కలైందన్నారు. తెలంగాణలో బీజేపీకి చోటు లేదన్నారు. గాంధీ భవన్‌లో గురువారం జరిగిన టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్‌గా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో మహేశ్ కుమార్ మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వంద సీట్లతో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని చెప్పారు. కాంగ్రెస్‌కు క్లిష్ట సమయాల్లో దళితులు అండగా నిలబడ్డారని, రాబోయే పదవుల పంపకాల్లో ఎస్సీలకు తగిన ప్రాధాన్యం కల్పిస్తామని చెప్పారు. భవిష్యత్తుల్లో ఎస్సీల తరఫున కవ్వంపల్లి సూచించిన వారికి ఎంపీ, ఎమ్మెల్యే టిక్కెట్లు ఇవ్వడంలో ప్రాధాన్యం ఉంటుందన్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లు 18 శాతానికి పెంచాలన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ తనకు మంత్రిపదవి రావడానికి మందుల సామేలే కారణమన్నారు. మాదిగ ఎమ్మెల్యేలనందరినీ ఢిల్లీకి తీసుకెళ్లింది ఆయనేనన్నారు. ఈ విషయమై తలెత్తిన ఇబ్బందిని సంపత్‌కుమార్ పరిష్కరించారని చెప్పుకొచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎస్సీల సమస్యలను సర్కారు దృష్టికి తేవాలని కవ్వంపల్లిని కోరారు. దేశ ఐక్యతకు పాటు పడేది కాంగ్రెస్ మాత్రమేనని చెప్పారు.

# సర్కారీ ఆస్పత్రుల్లో నెల రోజులుపని చేయండి

**ఏడాదికోసారి ఇలా సేవలందించండి**

**మానవత్వంతో చికిత్స చేస్తేనే ఆస్పత్రులు, డాక్టర్లపై ప్రజలకు నమ్మకం కలుగుతుంది**

**మెడికవర్ ఆస్పత్రి ప్రారంభోత్సవంలో కార్పొరేట్ వైద్యులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు**

**నెట్‌ఫ్లిక్స్ వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లే!**

**ఫోర్త్ సిటీలో నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు భూమి ఇస్తాం**

**నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియో ప్రారంభోత్సవంలో సీఎం**

**నిజాం స్ఫూర్తితో మూసీ పునరుజ్జీవం**

**ఆధునిక వసతులతో పర్యావరణహితంగా అభివృద్ధి**

**నేడుమూసీ అభివృద్ధి ప్రణాళిక ఆవిష్కరణ**



**హైదరాబాద్ సిటీ, మార్చి 12 మీడియా టుడే**

కార్పొరేట్ ఆస్పత్రుల వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు ఏదైనా ప్రభుత్వాస్పత్రిలో పనిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. "ఏడాదిలో 11 నెలలు మీ కోసం, మీ కుటుంబం కోసం, మీరు పనిచేస్తున్న సంస్థల కోసం పనిచేయండి. ఒక్క నెల మాత్రం మీకు దగ్గరలో ఉన్న ఏదైనా ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేయడానికి ప్రయత్నించండి. దాని వల్ల మీరు మరింత నేర్చుకునేందుకు అవకాశం లభిస్తుంది. ప్రజలకు మీపై నమ్మకం కలుగుతుంది. ప్రభుత్వాలు మిమ్మల్ని గౌరవించే విధానం మారుతుంది. ఇందుకోసం ఓ వెబ్‌సైట్ ప్రారంభించనున్నాం. మీకు తీరిక దొరికినప్పుడు వచ్చి సేవలందించండి. అందుకు అవసరమైన ఏర్పాట్లు మేం చేస్తాం" అని సీఎం కార్పొరేట్ ఆస్పత్రుల వైద్యులకు పిలుపునిచ్చారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికవర్ హాస్పిటల్‌ను గురువారం వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహాతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యున్నత ప్రమాణాలతో కూడిన మెడికవర్ ఆస్పత్రులకు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని కొనియాడారు. ప్రైవేట్ డాక్టర్లు కూడా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో భాగమైతే, పేదలకు మరింత మెరుగైన వైద్యం అందుతుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పెట్టే భోజనం ఎన్ని కేలరీలు ఉంటుందనేది రియల్ టైమ్‌లో తెలుసుకునేందుకు ఓ యాప్‌ను తీసుకురాబోతున్నామని తెలిపారు. ఈ యాప్ గురించి ఇటీవలే ఓ డాక్టర్ తనకు వివరించారని, ఈ తరహా నిర్మాణాత్మక సూచనలను ప్రభుత్వం స్వాగతిస్తుందని చెప్పారు. వైద్యం అనేది యాంత్రికంగా చేసేది కాదని, పేదలకు మానవత్వంతో చికిత్స చేసినప్పుడే ఆస్పత్రులు, వైద్యులపై నమ్మకం కలుగుతుందని అన్నారు. దేశంలో హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఎగుమతులు జరుగుతున్నాయని, కొవిడ్ వ్యాక్సిన్లలో మూడు ఇక్కడి జినోమ్ వ్యాలీలో తయారవడం గర్వకారణమని తెలిపారు. ఆరోగ్య పరంగా తెలంగాణ ఎంతో ముందు ఉందని సీఎం రేవంత్ చెప్పారు. ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి మెరుగైన వైద్యం కోసం తెలంగాణకు ఏటా 8–10 లక్షల మంది రోగులు వస్తున్నారని తెలిపారు. వీరిలో విదేశీయులు 2 లక్షల మంది ఉంటున్నారన్నారు. ఎయిర్ కనెక్టివిటీ బాగుంటే ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుందని, ఆ దిశగా కేంద్ర పౌర విమానయాన శాఖతో చర్చలు జరుపుతున్నామని చెప్పారు.

మిగతా 3లో...

# కలెక్టర్లకు ర్యాంకులు..

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో పోటీ**

**భారీ పెట్టుబడులకు చొరవ తీసుకోవాలి**


**ఆయా జిల్లాల్లో ఉన్న వనరులు, అవకాశాలు, అనుకూల పరిస్థితులను బట్టి ప్రణాళికలు**

**వేగంగా భూ కేటాయింపులు, అనుమతులు**

**అభివృద్ధి వికేంద్రీకరణ మా లక్ష్యం**

**అందుకే 3 రీజినల్ అథారిటీల ఏర్పాటు**

**కలెక్టర్ల సదస్సులో సీఎం దిశా నిర్దేశం**





**అమరావతి, మార్చి 12 మీడియా టుడే**

రాష్ట్రంలోని అన్ని జిల్లాలకూ పెద్దఎత్తున పెట్టుబడులు రాబట్టేందుకు కలెక్టర్లు చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. వాటిని గ్రౌండ్ అయ్యేలా చూడటంలో క్రియాశీలంగా పనిచేయాలని సూచించారు. ఈ విషయంలో నిస్తేజాన్ని పోగొట్టేందుకు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో కలెక్టర్ల మధ్య పోటీ పెట్టి జిల్లాలవారీగా ర్యాంకులిస్తామని చెప్పారు. రెండో రోజు గురువారం కలెక్టర్ల సదస్సులో పెట్టుబడుల ప్రతిపాదనలపై సీఎం సమీక్షించారు. పెట్టుబడులు వస్తేనే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ప్రజల తలసరి ఆదాయం పెరుగుతుందని అన్నారు. కొత్త పెట్టుబడులను ఆకర్షించేందుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా జిల్లాల్లో ఉన్న వనరులు, అవకాశాలు, అనుకూల పరిస్థితుల ఆధారంగా వివిధ రంగాల్లో పెట్టుబడిదారులను ప్రోత్సహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

**ఎకనామిక్ జోన్ల అభివృద్ధికి ప్రణాళికలు**

'రాష్ట్రంలోని ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ జిల్లాలను ఆయా ప్రాంతాల వారీగా విశాఖపట్నం, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్ డెవల్‌పమెంట్ జోన్ల పరిధిలోకి తీసుకువచ్చి అన్ని జిల్లాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధంచేశాం. విశాఖపట్నం జోన్‌కు రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, అమరావతి జోన్‌కు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్, తిరుపతి జోన్‌కు ఎక్సైజ్ అండ్ మైన్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేశ్ కుమార్ మీనా కన్వీనర్లుగా వ్యవహరిస్తారు. ఈ జోన్ల వారీగా పెట్టుబడులు, పరిశ్రమల స్థాపన, ఆయా ప్రాంతాల ఆర్థికాభివృద్ధి బాధ్యతలను ఈ ముగ్గురు అధికారులకు అప్పగించాం. వీరు కలెక్టర్లతో పెట్టుబడులపై ఎప్పటికప్పుడు సమీక్షించి ప్రాజెక్టులు గ్రౌండ్ చేసేలా చర్యలు చేపడతారు. పరిశ్రమలకు భూ కేటాయింపులు, అనుమతుల మంజూరు యుద్ధప్రాతిపదికన జరగాలి. అనంతపురం జిల్లా హిందూపురం దగ్గర ఎలక్ష?ట్రనిక్స్ సిటీని అభివృద్ధి చేయాలనుకుంటున్నాం. 'ఒక కుటుంబం –ఒక పారిశ్రామికవేత్త' అని మాట్లాడుతున్నా కానీ... నేను చెబుతున్న అజెండాను ముందుకు తీసుకువెళ్లడం లేదు. ఆశించినంతగా ఇన్నోవేషన్ రావడం లేదు' అని సీఎం అన్నారు.

**అభివృద్ధి వికేంద్రీకరణే లక్ష్యం**

రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణ తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతి ప్రాంతాన్ని, జిల్లానూ అభివృద్ధి చేస్తామని చెప్పారు. 'ప్రజలకు సంక్షేమం, సుపరిపాలన ఇస్తూనే ప్రాంతాల వారీగా అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాం. అభివృద్ధి వికేంద్రీకరణకు విశాఖపట్నం, అమరావతి, తిరుపతి రీజనల్ డెవల్‌పమెంట్ అథారిటీలు ఏర్పాటు చేశాం. రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలను గ్రౌండ్ చేయాల్సిన బాధ్యత కలెక్టర్లదే. నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదు. పరిశ్రమలను జిల్లాకు రప్పించే బాధ్యత కలెక్టర్లు తీసుకోవాలి' అన్నారు.

**సిస్టమ్ సరైన దారిలో నడవాలి..**

'రాష్ట్రంలో సిస్టమ్ కరెక్టు దారిలో నడవాలి. కలెక్టర్లు అందుకు సలహాలివ్వాలి. ఆర్టీజీఎ?సలో ప్రతిసారీ పింఛన్ల పంపిణీలో సృజనాత్మకత తీసుకొస్తున్నారు. దీనిని జిల్లాలవారీగా మెరుగుపరచాలి. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి లోపాలను సరిచేసుకోవాలి. కలెక్టర్లు అభివృద్ధిని పట్టించుకోవడం లేదు. మీ మైండ్ మారాలి. నేను మీకు ఉపన్యాసం ఇవ్వడం లేదు. కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు జిల్లా ఓనర్‌షిప్ తీసుకోవాలి. మీలో ఎంత మంది డీఐపీబీ సమావేశాలు పెడుతున్నారు? రెండ్రోజుల్లో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏ జిల్లా ఎక్కుడుందో పరిశ్రమల శాఖ సిద్ధం చేసి, కలెక్టర్లకు పంపించాలి.

మిగతా 3లో...

## లిక్కర్ స్కామ్ కేసులో కవితకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు


**హైదరాబాద్, మార్చి 12 మీడియా టుడే**



ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసుకు సంబంధించి రౌస్ అవెన్యూ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈనెల 16న విచారణకు హాజరుకావాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో పాటు మరో ఆరుగురికి ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని కవిత నివాసంలో సీబీఐ అధికారులు గురువారం నోటీసులు అందచేశారు. ఈ నోటీసులపై 'ఎక్స్' వేదికగా స్పందించిన కవిత.. ఢిల్లీ మద్యం కేసును రౌస్ అవెన్యూ కోర్టు కొట్టేయడంతో పాటు దర్యాప్తు అధికారిపై విచారణ చేపట్టాలని వ్యాఖ్యానించిందని పేర్కొన్నారు. నోటీసుల ఆధారంగా ఈనెల 16న విచారణకు హాజరవుతానన్నారు. ఈ విషయంపై తమ లీగల్ టీమ్‌తో చర్చలు జరుపుతున్నానని, న్యాయం గెలుస్తుందన్న నమ్మకం తనకు ఉందని కవిత వెల్లడించారు. కాగా, ఈ కేసుకు సంబంధించి గతంలో నేరారోపణలు ఎదుర్కొన్న ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఆడిటర్ బుచ్చిబాబు, రామచంద్ర పిళ్లై, శరత్ చంద్రారెడ్డి, బోయిన్‌పల్లి అభిషేక్‌లకు సైతం హైకోర్టు జారీ చేసిన నోటీసులను సీబీఐ అధికారులు అందచేశారని సమాచారం. 16వ తేదిన తాము వేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ ఉంటుందని, హజరుకాని పక్షంలో ఎక్స్‌పార్టీ విచారణ సాగుతుందని నోటీసులో స్పష్టం చేశారు. ఢిల్లీ మద్యం కేసులో సీబీఐ అభియోగాలు నిరాధారంగా ఉన్నాయని రౌజ్ అవెన్యూ కోర్టు ఇటీవల తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. ఆ తీర్పును సీబీఐ హైకోర్టులో సవాలు చేసిన క్రమంలో ఈ కేసులో నిందితులంతా వేర్వేరుగా తమ వాదనలను వినిపించాల్సి ఉంటుంది.

## మార్చి 15 నుంచి 'ఒంటిపూట' బడులు

**హైదరాబాద్, మార్చి 12 మీడియా టుడే**




రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈనెల 15 నుంచి విద్యాసంవత్సరం అఖరు రోజైన ఏప్రిల్ 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఒంటిపూట బడులు నిర్వహించాలని విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ ఆదేశించారు. ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలలన్నీ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకే నిర్వహించాలన్నారు. పదోతరగతి పరీక్షా కేంద్రాలు ఉన్న ఆయా పాఠశాలల్లో.. పరీక్ష జరిగే రోజు తరగతులను మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించాలని చెప్పారు. పదోతరగతి విద్యార్థులకు మాత్రం యథావిధిగా తరగతులు కొనసాగించవచ్చని గురువారం విడుదల చేసిన ఉత్తర్వుల్లో విద్యాశాఖ పేర్కొంది.

# యుద్ధ విరమణకు 3 షరతులు

**అమెరికా, ఇజ్రాయెల్ ముందు ఇరాన్ డిమాండ్లు**

**మా చట్టబద్ధమైన హక్కులను గుర్తించాలి**

**యుద్ధం వల్ల జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలి**

**భవిష్యత్తులో దాడి చేయకుండా అంతర్జాతీయ హామీ కావాలి**

**ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ డిమాండ్**

**ప్రాంతీయ శాంతి సుస్థిరతకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటన**



**టెహ్రాన్, మార్చి12: మీడియా టుడే**

అమెరికా, ఇజ్రాయెల్‌తో రెండు వారాలుగా సాగుతున్న భీకర యుద్ధాన్ని ముగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇరాన్ ప్రకటించింది. అయితే, అందుకు మూడు షరతులు విధించింది. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. 'రష్యా, పాకిస్థాన్ నేతలతో మాట్లాడుతున్నాను. ఈ ప్రాంతంలో (పశ్చిమాసియా) శాంతిని నెలకొల్పేందుకు ఇరాన్ సిద్ధంగా ఉంది. యూదులు, అమెరికా కలిసి ప్రారంభించిన ఈ యుద్ధం ఆగాలంటే ఇరాన్ చట్టబద్ధమైన హక్కులను ఆ దేశాలు గుర్తించాలి. యుద్ధం వల్ల జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలి. భవిష్యత్తులో మళ్లీ మాపై దాడి జరగదని స్పష్టమైన అంతర్జాతీయ హామీ ఇవ్వాలి' అని పెజెష్కియాన్ డిమాండ్ చేశారు. మరోవైపు దీర్ఘకాల యుద్ధానికి సిద్ధంగా ఉండాలని అమెరికా, దాని మిత్ర దేశాలను ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ ఇన్ చీఫ్ సలహాదారు అలీ ఫదావీ హెచ్చరించారు. కాగా, ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్‌తో ఒమన్ సుల్తాన్ హైతమ్ బిన్ తారిఖ్ బుధవారం ఫోన్ లో మాట్లాడారు. ఒమన్‌లోని సలాలాహ్ నౌకాశ్రయంపై ఇరాన్ దాడి చేయటంపై సుల్తాన్ నిరసన తెలిపినట్లు ఒమన్ అధికారిక మీడియా వెల్లడించింది. ఈ యుద్ధం మొదలైన తర్వాత ఒక పశ్చిమాసియా దేశాధినేత ఇరాన్ ఉన్నత స్థాయి నేతతో మాట్లాడటం ఇదే తొలిసారి.

**ఇజ్రాయెల్ వెనక్కు తగ్గేనా?**

ఇరాన్‌లో దాడులు చేసేందుకు ఇంకా టార్గెట్‌లు ఏవీ మిగల్లేదని చెప్తూ యుద్ధం ముగింపునకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల సంకేతాలిచ్చిన నేపథ్యంలో పెజెష్కియాన్ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, యుద్ధం ముగింపునకు అమెరికా ముందుకొచ్చినా అందుకు ఇజ్రాయెల్ ఒప్పుకొనే అవకాశాలు తక్కువేనని విశ్లేషకులు అంటున్నారు. ఇరాన్‌లోని ప్రస్తుత పాలకులను పూర్తిగా తొలగించటమే లక్ష్యంగా అమెరికా, ఇజ్రాయెల్ దాడులు మొదలుపెట్టిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 28న దాడి మొదలైన తొలిరోజే ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీని వైమానిక దాడిలో చంపివేశాయి. అప్పటి నుంచి ఇరాన్‌లోని అనేక సైనిక, పరిపాలనా కేంద్రాలను నేలమట్టం చేశాయి. ఇరాన్ కూడా పశ్చిమాసియా దేశాల్లోని అమెరికా ఆస్తులే లక్ష్యంగా దాడులు చేస్తోంది. ఇజ్రాయెల్‌పై కూడా ఎడతెరిపి లేకుండా క్షిపణులు, డ్రోన్లు ప్రయోగిస్తోంది. హోర్ముజ్ జలసంధిని మూసివేయటంతో చమురు, గ్యాస్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఈ నేపథ్యంలో యుద్ధాన్ని విరమించాలని అమెరికాపై దాని మిత్రదేశాలు ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. అమెరికా కూడా ఇరాన్‌పై దాడులను కాస్త తగ్గించినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, ఇజ్రాయెల్ మాత్రం అటు లెబనాన్‌పై, ఇటు ఇరాన్‌పై భీకర దాడులు కొనసాగిస్తూనే ఉంది. తమ లక్ష్యం పూర్తిగా నెరవేరేవరకు యుద్ధాన్ని ఆపే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ అధికారులు పేర్కొంటున్నారు. తాజాగా ఇరాన్ పెట్టిన మూడు షరతులను అమెరికా, ఇజ్రాయెల్ ఎట్టిపరిస్థితుల్లో ఒప్పుకొనే అవకాశం లేదని నిపుణులు అంటున్నారు.

**మిగ్-29ను నడిపిన వాయుసేన అధిపతి**

పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో భారత వాయుసేన (ఐఏఎఫ్) అప్రమత్తమైంది. యుద్ధ సన్నద్ధతపై ఐఏఎఫ్ చీఫ్ ఏపీ సింగ్ దృష్టి పెట్టారు. దేశంలోని అత్యంత కీలకమైన పశ్చిమ కమాండ్ పరిధిలోని ఎయిర్ బేస్‌ను గురువారం ఆయన సందర్శించి, ఆధునీకరించిన మిగ్–29 యుద్ధ విమానాన్ని దాదాపు 45 నిమిషాల పాటు స్వయంగా నడిపారు. నాలుగో తరానికి చెందిన ఈ యుద్ధ విమానాల పనితీరును పరిశీలించారు. పశ్చిమ కమాండ్‌లో మౌలిక సదుపాయాలు, సిబ్బంది సన్నద్ధత, యుద్ధ విమానాల నిర్వహణ తదితర అంశాలను కూడా ఏపీ సింగ్ సమీక్షించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. పశ్చిమ, ఉత్తర కమాండ్‌లలో మిగ్–29, మిగ్– 29 యూపీజీ యుద్ధ విమానాలతో కూడిన మూడు స్క్వాడ్రన్లను ఐఏఎఫ్ నిర్వహిస్తోంది. గత ఏడాది పాకిస్థాన్‌పై చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో మిగ్–29 యుద్ధ విమానాలు కీలకపాత్ర పోషించాయి.

# సర్కారీ ఆస్పత్రుల్లో నెల రోజులుపని చేయండి

## ఏడాదికోసారి ఇలా సేవలందించండి

**మానవత్వంతో చికిత్స చేస్తేనే ఆస్పత్రులు, డాక్టర్లపై ప్రజలకు నమ్మకం కలుగుతుంది**

**మెడికవర్ ఆస్పత్రి ప్రారంభోత్సవంలో కార్పొరేట్ వైద్యులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు**

**నెట్‌ఫ్లిక్స్ వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లే!**

**ఫోర్త్ సిటీలో నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు భూమి ఇస్తాం**

**నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియో ప్రారంభోత్సవంలో సీఎం**

**నిజాం స్ఫూర్తితో మూసీ పునరుజ్జీవం**

**ఆధునిక వసతులతో పర్యావరణహితంగా అభివృద్ధి**

**నేడుమూసీ అభివృద్ధి ప్రణాళిక ఆవిష్కరణ**

హైదరాబాద్ సిటీ, మార్చి 12 మీడియా టుడే

కార్పొరేట్ ఆస్పత్రుల వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు ఏదైనా ప్రభుత్వాస్పత్రిలో పనిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. "ఏడాదిలో 11 నెలలు మీ కోసం, మీ కుటుంబం కోసం, మీరు పనిచేస్తున్న సంస్థల కోసం పనిచేయండి. ఒక్క నెల మాత్రం మీకు దగ్గరలో ఉన్న ఏదైనా ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేయడానికి ప్రయత్నించండి. దాని వల్ల మీరు మరింత నేర్చుకునేందుకు అవకాశం లభిస్తుంది. ప్రజలకు మీపై నమ్మకం కలుగుతుంది. ప్రభుత్వాలు మిమ్మల్ని గౌరవించే విధానం మారుతుంది. ఇందుకోసం ఓ వెబ్‌సైట్ ప్రారంభించనున్నాం. మీకు తీరిక దొరికినప్పుడు వచ్చి సేవలందించండి. అందుకు అవసరమైన ఏర్పాట్లు మేం చేస్తాం" అని సీఎం కార్పొరేట్ ఆస్పత్రుల వైద్యులకు పిలుపునిచ్చారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికవర్ హాస్పిటల్‌ను గురువారం వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యున్నత ప్రమాణాలతో కూడిన మెడికవర్ ఆస్పత్రులకు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని కొనియాడారు. ప్రైవేట్ డాక్టర్లు కూడా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో భాగమైతే, పేదలకు మరింత మెరుగైన వైద్యం అందుతుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పెట్టే భోజనం ఎన్ని కేలరీలు ఉంటుందనేది రియల్ టైమ్‌లో తెలుసుకునేందుకు ఓ యాప్‌ను తీసుకురాబోతున్నామని తెలిపారు. ఈ యాప్ గురించి ఇటీవలే ఓ డాక్టర్ తనకు వివరించారని, ఈ తరహా నిర్మాణాత్మక సూచనలను ప్రభుత్వం స్వాగతిస్తుందని చెప్పారు. వైద్యం అనేది యాంత్రికంగా చేసేది కాదని, పేదలకు మానవత్వంతో చికిత్స చేసినప్పుడే ఆస్పత్రులు, వైద్యులపై నమ్మకం కలుగుతుందని అన్నారు. దేశంలో హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఎగుమతులు జరుగుతున్నాయని, కొవిడ్ వ్యాక్సిన్లలో మూడు ఇక్కడి జినోమ్ వ్యాలీలో తయారవడం గర్వకారణమని తెలిపారు.

### ఏటా 8-10 లక్షల మంది రోగుల రాక..

ఆరోగ్య పరంగా తెలంగాణ ఎంతో ముందు ఉందని సీఎం రేవంత్ చెప్పారు. ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి మెరుగైన వైద్యం కోసం తెలంగాణకు ఏటా 8–10 లక్షల మంది రోగులు వస్తున్నారని తెలిపారు. వీరిలో విదేశీయులు 2 లక్షల మంది ఉంటున్నారన్నారు. ఎయిర్ కనెక్టివిటీ బాగుంటే ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుందని, ఆ దిశగా కేంద్ర పౌర విమానయాన శాఖతో చర్చలు జరుపుతున్నామని చెప్పారు. పశ్చిమాసియా, పొరుగు దేశాల నుంచి నేరుగా హైదరాబాద్‌కు విమానాలు ఉంటే వైద్య పర్యాటకం మరింత పెరుగుతుందని తెలిపారు. మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఆ దిశగా కూడా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 20 ఏళ్ల ఆరోగ్యశ్రీ సమాచారాన్ని విశ్లేషించి, ఏయే ప్రాంతాల్లో ఎలాంటి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. క్యాన్సర్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించామని, డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని సలహాదారుగా నియమించుకొని ఆయన సలహాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఆరోగ్యశ్రీ, సీఎంఆర్‌ఎఫ్ కోసం దాదాపు రూ.1800 కోట్లు ఖర్చు చేశామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పడకలు పెంచేందుకు, కొత్తగా మౌలిక సదుపాయాల కల్పనకు రూ.10 వేల కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఇటీవలి కాలంలో వైద్య ఖర్చులు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 60 లక్షల మందికి త్వరలోనే డిజిటల్ హెల్త్ కార్డులు అందజేయనున్నట్లు చెప్పారు. తెలంగాణలో 1.30 కోట్ల కుటుంబాలకు జీవిత బీమా కల్పించాలని తమ ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు.

### నర్సరీ నుంచి 12వ తరగతి దాకా..

విద్యావిధానంలో సంస్కరణలు తీసుకురాబోతున్నామని సీఎం రేవంత్ చెప్పారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు నాణ్యమైన విద్యను పాఠశాలల్లోనే అందించేలా చర్యలు తీసుకోబోతున్నామన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి పాఠశాల విద్యలోనే ఇంటర్మీడియట్ విద్యను కలిపేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేసి భోజన వసతితో పాటు రవాణా సౌకర్యం కూడా అందించే ఏర్పాట్లు చేయనున్నామని వివరించారు. విద్యార్థుల్లో నైపుణ్యం కోసం స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామన్నారు. నాణ్యమైన విద్య అందించగలిగితే సంక్షేమ పథకాలను ఎక్కువగా ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. విద్య, వైద్యం, సామాజిక భద్రతపై తమ ప్రభుత్వం ఎక్కువగా దృష్టి సారించిందని, ఆ ఫలితాలను ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు. దాదాపు 90 శాతం వైద్యచికిత్సలు జిల్లా స్థాయిలోనే జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కాగా, ముఖ్యమంత్రి పిలుపుకు మెడికవర్ హాస్పిటల్స్ ఈడీ డాక్టర్ ఎ.శరత్‌రెడ్డి స్పందించారు. తామందరం ఒక నెల పాటు ముఖ్యమంత్రి కోరినట్లుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేయడానికి సిద్ధమేనన్నారు. ముఖ్యమంత్రి ఆశయాల్లో మెడికవర్ భాగస్వామిగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం దూరదృష్టితో ప్రత్యేక వైద్య సేవలను అందించేలా ఆస్పత్రులను తీర్చిదిద్దడం వల్ల తాము కూడా మెరుగైన వైద్య సేవలను అందించడానికి పోటీ పడాల్సి వస్తోందన్నారు. డిజిటైజేషన్ ఆలోచన అద్భుతమని, రాబోయే మూడు నాలుగేళ్లలో ఆరోగ్య సంరక్షణ పరంగా తెలంగాణ అగ్రగామిగా నిలిచేందుకు ఇది తోడ్పడుతుందన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ ఇండియా ఎండీ అనిల్‌కృష్ణ మాట్లాడుతూ.. హైదరాబాద్ వాసులకు ప్రపంచ స్థాయి వైద్య సేవలందించాలన్న లక్ష్యంతో ఈ ఆస్పత్రిని ప్రారంభించామన్నారు.

# కలెక్టర్లకు ర్యాంకులు..

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో పోటీ**

**భారీ పెట్టుబడులకు చొరవ తీసుకోవాలి**

**ఆయా జిల్లాల్లో ఉన్న వనరులు, అవకాశాలు, అనుకూల పరిస్థితులను బట్టి ప్రణాళికలు**

**వేగంగా భూ కేటాయింపులు, అనుమతులు**

**అభివృద్ధి వికేంద్రీకరణ మా లక్ష్యం**

**అందుకే 3 రీజనల్ అథారిటీల ఏర్పాటు**

**కలెక్టర్ల సదస్సులో సీఎం దిశా నిర్దేశం**

**అమరావతి, మార్చి 12** మీడియా టుడే

రాష్ట్రంలోని అన్ని జిల్లాలకూ పెద్దఎత్తున పెట్టుబడులు రాబట్టేందుకు కలెక్టర్లు చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. వాటిని గ్రౌండ్ అయ్యేలా చూడటంలో క్రియాశీలంగా పనిచేయాలని సూచించారు. ఈ విషయంలో నిస్తేజాన్ని పోగొట్టేందుకు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో కలెక్టర్ల మధ్య పోటీ పెట్టి జిల్లాలవారీగా ర్యాంకులిస్తామని చెప్పారు. రెండో రోజు గురువారం కలెక్టర్ల సదస్సులో పెట్టుబడుల ప్రతిపాదనలపై సీఎం సమీక్షించారు. పెట్టుబడులు వస్తేనే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ప్రజల తలసరి ఆదాయం పెరుగుతుందని అన్నారు. కొత్త పెట్టుబడులను ఆకర్షించేందుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా జిల్లాల్లో ఉన్న వనరులు, అవకాశాలు, అనుకూల పరిస్థితుల ఆధారంగా వివిధ రంగాల్లో పెట్టుబడిదారులను ప్రోత్సహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

### ఎకనామిక్ జోన్ల అభివృద్ధికి ప్రణాళికలు

'రాష్ట్రంలోని ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ జిల్లాలను ఆయా ప్రాంతాల వారీగా విశాఖపట్నం, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్ డెవల్‌పమెంట్ జోన్ల పరిధిలోకి తీసుకువచ్చి అన్ని జిల్లాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధంచేశాం. విశాఖపట్నం జోన్‌కు రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, అమరావతి జోన్‌కు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్, తిరుపతి జోన్‌కు ఎక్సైజ్ అండ్ మైన్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేశ్ కుమార్ మీనా కన్వీనర్లుగా వ్యవహరిస్తారు. ఈ జోన్ల వారీగా పెట్టుబడులు, పరిశ్రమల స్థాపన, ఆయా ప్రాంతాల ఆర్థికాభివృద్ధి బాధ్యతలను ఈ ముగ్గురు అధికారులకు అప్పగించాం. వీరు కలెక్టర్లతో పెట్టుబడులపై ఎప్పటికప్పుడు సమీక్షించి ప్రాజెక్టులు గ్రౌండ్ చేసేలా చర్యలు చేపడతారు. పరిశ్రమలకు భూకేటాయింపులు, అనుమతుల మంజూరు యుద్ధప్రాతిపదికన జరగాలి. అనంత పురం జిల్లా హిందూపురం దగ్గర ఎలక్ష?ట్రనిక్స్ సిటీని అభివృద్ధి చేయాలనుకుంటున్నాం. 'ఒక కుటుంబం –ఒక పారిశ్రామికవేత్త' అని మాట్లాడు తున్నా కానీ... నేను చెబుతున్న అజెండాను ముందుకు తీసుకువెళ్లడం లేదు. ఆశించినంతగా ఇన్నోవేషన్ రావడం లేదు' అని సీఎం అన్నారు.

### అభివృద్ధి వికేంద్రీకరణే లక్ష్యం

రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణ తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతి ప్రాంతాన్ని, జిల్లానూ అభివృద్ధి చేస్తామని చెప్పారు. 'ప్రజలకు సంక్షేమం, సుపరిపాలన ఇస్తూనే ప్రాంతాల వారీగా అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాం. అభివృద్ధి వికేంద్రీకరణకు విశాఖపట్నం, అమరావతి, తిరుపతి రీజనల్ డెవల్‌పమెంట్ అథారిటీలు ఏర్పాటు చేశాం. రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలను గ్రౌండ్ చేయాల్సిన బాధ్యత కలెక్టర్లదే. నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదు. పరిశ్రమలను జిల్లాకు రప్పించే బాధ్యత కలెక్టర్లు తీసుకోవాలి' అన్నారు.

### సిస్టమ్ సరైన దారిలో నడవాలి..

'రాష్ట్రంలో సిస్టమ్ కరెక్టు దారిలో నడవాలి. కలెక్టర్లు అందుకు సలహాలివ్వాలి. ఆర్టీజీఎ?సలో ప్రతిసారీ పింఛన్ల పంపిణీలో సృజనాత్మకత తీసుకొస్తున్నారు. దీనిని జిల్లాలవారీగా మెరుగుపరచాలి. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి లోపాలను సరిచేసుకోవాలి. కలెక్టర్లు అభివృద్ధిని పట్టించుకోవడం లేదు. మీ మైండ్ మారాలి. నేను మీకు ఉపన్యాసం ఇవ్వడం లేదు. కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు జిల్లా ఓనర్‌షిప్ తీసుకోవాలి. మీలో ఎంత మంది డీఐపీబీ సమావేశాలు పెడుతున్నారు? రెండ్రోజుల్లో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏ జిల్లా ఎక్కడుందో పరిశ్రమల శాఖ సిద్ధం చేసి, కలెక్టర్లకు పంపించాలి. పరిశ్రమలు రాకపోతే టూరిజం, ఐటీని అభివృద్ధి చేయాలి. నేను కలెక్టర్‌ను, మంత్రిని కాబట్టి అందరూ నా దగ్గరకు రావాలి.. నేను ఇక్కడే ఉంటానన్న దృక్పథం పోవాలి. మీరే వాళ్ల దగ్గరకు వెళ్లాలి.. పోటీతత్వంతో ముందుకు నడవాలి. సానుకూల దృక్పథం ఉంటేనే మీ జిల్లాలకు పరిశ్రమలు వస్తాయి. అప్పుడే మీకున్న ఐఏఎస్ అనే మూడు అక్షరాలకు సార్థకత. లేదంటే రిటైరయ్యే వరకూ ఆ మూడే అక్షరాలు ఉంటాయి. మీ జీవితంలో సంతృప్తి రాదు. కాబట్టి కలెక్టర్లు ఎజెండా ఫిక్స్ చేయాలి.. తర్వాతి కలెక్టర్ల సదస్సు నుంచి ఎన్ని పరిశ్రమలు ఆకర్షించారో మీ పనితీరుపై ప్రజెంటేషన్ ఇవ్వాలి' అని సీఎం ఆదేశించారు.

### ఓర్వకల్లు పారిశ్రామిక క్లస్టర్ ఓ కేస్‌స్టడీ

'సంపద సృష్టించి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలంటే ఎక్కడికక్కడ పరిశ్రమలు రావాలి. అప్పుడే ఆర్థికాభివృద్ధి సాధ్యం. ఇందుకు కర్నూలు జిల్లా ఓర్వకల్లు ఓ కేస్‌స్టడీ. ఈ ప్రాంతంలో సాగుకు పనికి రాని భూములను పరిశ్రమలకు కేటాయించాం. ఇప్పుడు ఓర్వకల్లు ఇండస్ట్రీస్ హబ్‌గా తయారైంది. ఇప్పుడు ఆ ప్రాంతానికి ఎయిర్‌పోర్టు వచ్చింది. ఇతర మౌలిక వసతులూ సమకూరాయి. భవిష్యత్తులో ఓర్వకల్లు ఓ మేజర్ పారిశ్రామిక హబ్‌గా మారుతుంది. ఇదేవిధంగా కడప జిల్లా కొప్పర్తి కూడా పెద్ద ఇండస్ట్రియల్ టౌన్‌షి?పగా అభివృద్ధి చెందుతోంది. నంద్యాల జిల్లాలో నీటి వనరులను సక్రమంగా ఉపయోగించుకుంటే తప్ప అక్కడ సంపద సృష్టించలేం. అన్ని జిల్లాల్లో అగ్రికల్చర్ ఉంది. డ్వాక్రా మహిళలున్నారు. కల్చర్‌ను డెవలప్ చేయాలి. కొన్ని జిల్లాల్లో చాలా సానుకూలతలు ఉన్నాయి. కోస్తా తీరప్రాంతం మనకు అడ్వాంటేజ్. కొన్ని జిల్లాల్లో ఆ పరిస్థితి లేదు. అలాంటి జిల్లాల్లోనే మనం ఎక్కువ ప్రయత్నం చేయాలి. అగ్రికల్చర్, స్ట్రక్చరల్ డెఫిసెన?్సను కరెక్ట్ చేయాలి. ఆయా జిల్లాలకు పరిశ్రమలు రాకపోతే ఐటీని లేదంటే ఎంఎస్ఎంఈలను ప్రమోట్ చేయాలి. ఇలా ఏదో ఒక రంగంలో ఆయా జిల్లాలకు ఉన్న ప్రత్యేక అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. అక్కడున్న అనుకూల పరిస్థితులను అందిపుచ్చుకుని జిల్లాలను అభివృద్ధి చేయాలి' అని చంద్రబాబు సూచించారు. 'గత ప్రభుత్వంలో(2019–24) రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ ముందుకు రాలేదు. ఉన్నవాళ్లు భయపడిపోయి పారిపోయారు. అంతకుముందు అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం 2014–19 మధ్య కాలంలో పరిశ్రమలకు కేటాయించిన భూములను ఇళ్ల స్థలాలకు, ఇతర అవసరాలకు వాడేశారు.

# 2.78 కోట్ల జనాభా.. 4 లక్షల కోట్ల పెట్టుబడులు!

## హెచ్ఎండీఏ పరిధిలో 2050 నాటి అవసరాల మేరకు సమగ్ర రవాణా ప్రణాళిక


హైదరాబాద్ సిటీ, మార్చి 12 మీడియా టుడే

హైదరాబాద్ మెట్రోపాలిటన్ పరిధిలో 2050 నాటికి 2.78 కోట్ల జనాభా పెరగనున్నట్లు అధికారులు అంచనా వేశారు. హెచ్ఎండీఏకు మాస్టర్‌ప్లాన్ రూపకల్పనలో భాగంగా సమగ్ర రవాణా ప్రణాళిక (సీఎంపీ)ను ఓ కన్సల్టెన్సీ ద్వారా సిద్ధం చేశారు. దాదాపు ఏడాది పాటు కసరత్తు చేయగా అది తుది రూపునకు చేరింది. హెచ్ఎండీఏ పరిధిలో 2050 నాటికి పెరిగే జనాభాకు అనుగుణంగా ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపర్చేందుకు సీఎంపీలో కీలక ప్రతిపాదనలను సూచించారు. మెట్రో రైలు నెట్‌వర్క్‌ను విస్తరించడంతో ఎంఎంటీఎస్, రోడ్ల వెడల్పు, ప్రత్యేక బస్ లేన్ల ఏర్పాటుతో పాటు ఇతర ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడానికి కసరత్తు చేశారు. ప్రస్తుతమున్న నగర జనాభా, ప్రజా రవాణాను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అంచనాలు రూపొందించారు. ఈ సీఎంపీ ప్రతిపాదనలను అమలు చేయడానికి రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు అవసరమని పేర్కొన్నారు. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో ప్యాసింజర్ రైడర్‌షిప్ (ప్రజా రవాణా వ్యవస్థలో ప్రయాణించే వారి సంఖ్య)తో పాటు ట్రాఫిక్ ఇబ్బందులను, భవిష్యత్తు అవసరాల అనుగుణంగా రోడ్ల విస్తరణ తదితరాలపై అధ్యయనం చేసి సీఎంపీ ముసాయిదా నివేదికను సిద్ధం చేశారు. 14 ఏళ్ల క్రితం అప్పటి హెచ్ఎండీఏ మాస్టర్‌ప్లాన్–2031 కోసం 2011లో చేసిన ప్రజా రవాణా వ్యవస్థ, ఇతర వాహనాల వినియోగ సర్వే వివరాలతో పోల్చారు. అయితే 14 ఏళ్ల క్రితంతో పోల్చితే బస్సులను ఎక్కే వారి సంఖ్య పడిపోవడం గమనార్హం.



# ఎస్ ఎస్ సి, పరీక్షల నేపథ్యంలో వేములవాడలో 14 నుండి నిషేధాజ్ఞలు

## వేములవాడ పట్టణ ఇన్‌స్పెక్టర్ వీర ప్రసాద్



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ . మీడియా టుడే : మార్చి 12**

:ఈ నెల 14 నుండి ప్రారంభం కానున్న పదో తరగతి (రాజ) వార్షిక పరీక్షల నేపథ్యంలో వేములవాడ పట్టణ పరిధిలోని పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని వేములవాడ టౌన్ సీఐ బి. వీర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యనిర్వాహక మేజిస్ట్రేట్ మరియు తహసీల్దార్ ఆదేశాల మేరకు శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 15 వరకు ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు జరుగుతాయి. వేములవాడలోని గవర్నమెంట్ హై స్కూల్, శ్రీ చైతన్య ఈ/ఎం స్కూల్, గౌతమ్ హై స్కూల్, జెడ్‌పీపీ గర్ల్స్ హై స్కూల్, కిడ్స్ కాన్వెంట్ మరియు హంసిని డిజి హై స్కూల్ కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు...నిషేధాజ్ఞలు : ప్రతి పరీక్షా కేంద్రం చుట్టూ 200 మీటర్ల పరిధిని నో-ఎంట్రీ జోన్‌గా ప్రకటించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడడం నిషిద్ధం. పరీక్షలు జరిగే సమయంలో కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ కేఫ్లు తప్పనిసరిగా మూసివేయాలి.లౌడ్ స్పీకర్లు లేదా ఇతర శబ్దం చేసే పరికరాల వినియోగంపై నిషేధం ఉంటుంది. అనుమతి లేని వ్యక్తులు, కోచింగ్ సెంటర్ల ప్రతినిధులు పరీక్షా కేంద్రాల వద్ద తిరగకూడదు. మొబైల్ ఫోన్ల ద్వారా అక్రమాలకు పాల్పడినా లేదా సహకరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పరీక్షలు సాఫీగా, పారదర్శకంగా జరిగేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఇన్‌స్పెక్టర్ వీర ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# కవ్వంపల్లి పదవీ స్వీకారోత్సవానికి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 12 :**

హైదరాబాద్ లోని గాంధీ భవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ) ఎస్సీ సెల్ చైర్మన్‌గా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పదవీ స్వీకారోత్సవానికి గురువారం కరీంనగర్ జిల్లా నలుమూలల నుంచి పార్టీశ్రేణులు తరలి వెళ్లారు.ముఖ్యంగా మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని మండలాల నుంచి పార్టీ నాయకులు, ఎస్సీ సామాజికవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు బస్సులు, వ్యాన్లు,కార్లు ఇతర వాహనాల్లో భారీగా తరలి వెళ్లి కవ్వంపల్లి పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు.

**మానకొండూర్ మండలంలో...**

మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి ఆధ్వర్యంలో పార్టీశ్రేణులు హైదరాబాద్ కు తరలివెళ్లారు. హైదరాబాద్ వెళ్లే వాహనశ్రేణికి మానకొండూర్ మండల కేంద్రంలో రవీంద్రచారి జెండా ఊపారు. హైదరాబాద్ తరలిన వారిలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కనకం అశోక్, పార్టీ నాయకులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ఓదెలు,రేమిడి శ్రీనివాసరెడ్డి, గోపు శ్రీనివాస్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, నాగిశెట్టి రాజయ్య, బాబురావు, మీస సత్యనారాయణ, మ్యాడ తిరుపతి రెడ్డి, హరీష్, ప్రభాకర్, శ్రీధర్ గౌడ్, బుర్ర శ్రీకాంత్ రామకృష్ణ, ఎడ్ల శ్రీధర్, కోంద్ర సురేష్ , తోట శ్రీనివాస్, కనకం కుమార్, వాల అంజుత్ రావు, గొల్లెన కొమరయ్య, బొలబత్తుల ఆంజనేయులు, తమిశెట్టి రాజేష్, బుర్ర చంద్రాకర్,బి.సంపత్ , జి. సంపత్, మాతంగి సహదేవ్, వేగోళం శ్రీనివాస్ గౌడ్, ముక్కెర సతీష్ కుమార్ చిరంజీవి,గుజ్జ ప్రభాకర్ తోపాటు పలువురు సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

**శంకరట్నం మండలంలో**

టిసిసి సభ్యుడు, శంకరపట్నం మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వాగౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు 25 వాహనాల్లో తరలి వెళ్లారు. హైదరాబాద్ వెళ్లిన వారిలో పార్టీ శ్రీనివాస్ గౌడ్, బస్వా గౌడ్ లతోపాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ కోరెం రాజిరెడ్డి, పార్టీ నాయకులు గట్టు తిరుపతి, మధు, ఉప్పుగళ్ల మల్లారెడ్డి, కవ్వ పద్మ, దుర్గం తిరుపతి, ఎం రాజయ్య, జనగాం రాజయ్య,మధుకర్, ఎ. రమేష్ తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

**తిమ్మాపూర్ మండలంలో**

తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు వాహనాల్లో భారీగా హైదరాబాద్ తరలి వెళ్లారు. హైదరాబాద్ వెళ్ళిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కంది లక్ష్మి నారాయణ రెడ్డి,మోరపల్లి రమణారెడ్డి, శ్రీగిరి రంగారావు, తుమ్మనపల్లి శ్రీనివాసరావు,కుంట రాజేందర్ రెడ్డి, గోగూరి నరసింహారెడ్డి, మామిడి అనిల్ కుమార్, గంకిడి లక్ష్మారెడ్డి, పొన్నాల



సంపత్,రవి,బుదారపు శ్రీనివాస్,కంది అశోక్ రెడ్డి, గొట్టుముక్కల సంపత్ రెడ్డి, ముప్పిడి సంపత్ రెడ్డి, పెరుక రవీందర్, అసోది శ్రీనివాస్,మోహన్, ఎలక రాజు, తమ్మనవేని రాములు గౌడ్, రెడ్డి రాజు, దుర్గం తిరుపతి, జింక మారుతి, బి సంతోష్, ఉప్పులేటి రాజు, ఎం. అనిల్ తదితరులు ఉన్నారు.

**గన్నేరువరం మండలంలో**

గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముసుకు ఉపేందర్రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హైదరాబాద్ కు తరలి వెళ్లారు. రెండు బస్సులతో పాటు ఇతర వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. హైదరాబాద్ వెళ్ళిన వారిలో ముస్కు ఉపేందర్ రెడ్డి తో పాటు పార్టీ నాయకులు బుర్ర తిరుపతిలో మాతంగి అనిల్, శ్రీకాంత్, సంతోష్, తిరుపతి, శ్రీధర్ రెడ్డి, దేశరాజు అనిల్,మల్లికార్జున్, పీచు రవీందర్ తదితరులు ఉన్నారు.

**బెజ్జంకి మండలంలో**

బెజ్జంకి మండలం నుంచి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు హైదరాబాద్ లో తరలి వెళ్లారు. బెజ్జంకి క్రాస్ రోడ్ వద్ద వాహన శ్రేణికి జెండా ఊపారు. హైదరాబాద్ వెళ్లిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, పార్టీ నాయకులు అక్కరవేణి పోచయ్య ముదిరాజ్,చిలువేరు శ్రీనివాస్ రెడ్డి , చెప్యాల శ్రీనివాస్ గౌడ్,రాసూరి మల్లికార్జున్, సర్పంచులు గూడెల్లి శ్రీకాంత్, పులి రమేష్ కుంట రమేష్ ఎర్రోళ్ల రాజు,బైర రాజేందర్, తిరుపతి సురేష్, రావుల నరసయ్య, ఒంటెల సంపత్, రాజు, శ్రీనివాస్, పైడిపల్లి శంకర్, బొమ్మరవేణి సంతోష్ తదితరులు ఉన్నారు.


**ఇల్లంతకుంట మండలంలో**

డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ పదవి శ్రీకాంత్ ఉత్సవానికి ఇల్లంతకుంట మండలం నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హైదరాబాద్ తరలి వెళ్లారు. ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదుకు తరలి వెళ్లిన వారిలో ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య, పశువుల వెంకటి, మామిడి రాజు, నేరేళ్ల విజయ్, నవీన్ రెడ్డి, నవీన్ కుమార్, నాయిని నవీన్ కుమార్, కే మల్లేశం, బొల్లవేణి రమేష్, ఏ భాస్కర్ రెడ్డి చంద్రారెడ్డి, రమేష్ భూమయ్య తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు,పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ పోరాటానికి కాంగ్రెస్ దిగివచ్చింది

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**బాధితులకు నష్టపరిహారం చెల్లించి,ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్**



**మణుగూరు ,మార్చి 12(మీడియా టుడే):**

ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో పేదల ఇళ్ల కూల్చివేత ఘటనపై బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని ఆయన తీవ్రంగా ఖండించారు. పేదల ఇళ్లను కూల్చివేసి కుటుంబాలను రోడ్డున పడేసిన ప్రభుత్వం వెంటనే బాధితులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.వెలుగుమట్లలో జరిగిన ఈ ఘటనపై బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన పోరాటం కారణంగానే కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు నిర్వహించిన విలేకరుల సమావేశంలో రేగా కాంతారావు మాట్లాడుతూ, పేదలపై ఈ విధమైన అన్యాయం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అసలు స్వభావాన్ని బయటపెడుతుందని విమర్శించారు. వెలుగుమట్ల భూదాన్ భూముల పునరావాస కేంద్రంగా ఉన్న అంబేద్కర్ భవన్ నుంచి బాధితులను అధికారులు ఖాళీ చేయిస్తున్నారని ఆయన తెలిపారు. అసలైన లబ్ధిదారులకు జాబితాలో పేరు లేకుండా, అనర్హులకు మాత్రం చోటు కల్పించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే తమ ఇళ్లను కోల్పోయిన కుటుంబాలు ఇప్పుడు పునరావాస కేంద్రం నుంచి కూడా వెళ్లమని చెప్పడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయని పేర్కొన్నారు.ఇక్కడి నుంచి ఖాళీ చేస్తే మేము ఎక్కడికి వెళ్లాలి? అంటూ బాధితులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని ,ప్రభుత్వం వెంటనే ఈ సమస్యపై స్పందించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని, వారి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వెలుగుమట్లలో ఇళ్లు కోల్పోయిన ప్రతి బాధితునికి పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ వారి పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని రేగా కాంతారావు స్పష్టం చేశారు. ఎంతమంది ఇళ్లు కూల్చివేయబడ్డాయో ఆ కుటుంబాలందరికీ తగిన నష్టపరిహారం చెల్లించి, వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, అవసరమైతే మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి బాధితులకు న్యాయం సాధిస్తామని రేగా కాంతారావు హెచ్చరించారు.

# జాతీయ మహిళా కమిషన్, స్థానిక యంత్రాంగం సమన్వయంతో మహిళల సమస్యలకు సత్వర న్యాయం

## జాతీయ మహిళా కమిషనర్ చైర్మన్ విజయ రహత్కర్




**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: మార్చ్ 12**

జాతీయ మహిళా కమీషన్ కు దేశ నలుమూలల నుండి ఎన్నో ఫిర్యాదులు అందుతాయని, వారందరు ఢిల్లీ వరకు రాలేరని, ఈ మహిళ జన్ సున్వాయ్ కార్యక్రమం ద్వారా మహిళల సమస్యలను పరిష్కరించడానికి జాతీయ మహిళా కమీషన్ మీ చెంతకే వచ్చిందని జాతీయ మహిళా కమిషన్ ఛైర్మన్ విజయ రహత్కర్ అన్నారు. గురువారం మల్కాజిగిరి పోలీస్ కమీషనర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమానికి డిజిపి శివధర్ రెడ్డి, అడిషనల్ డిజిపి చారుసిన్హా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, మల్కాజిగిరి సిపి అవినాష్ మహంతి, ఫ్యూచర్ సిటి కమీషనర్ సుధీర్ బాబు, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ జాతీయ మహిళా కమిషన్ ద్వారా జరుగుతున్న ఈ 'మహిళా జన్ సున్వాయ్' (ప్రజా విచారణ) కార్యక్రమానికి మల్కాజిగిరి, హైదరాబాద్ యంత్రాంగం అంతా ముందుకు వచ్చి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. జాతీయ మహిళా కమిషన్ మరియు స్థానిక యంత్రాంగం కలిసి పనిచేస్తే, మహిళల సమస్యలకు ఖచ్చితంగా త్వరగా న్యాయం జరుగుతుందన్నారు. దేశం నలుమూలల నుండి మాకు ఎన్నో ఫిర్యాదులు అందుతుంటాయని, కానీ చాలా మంది మహిళలు ఢిల్లీ వరకు రాలేరని, అందుకే మేమే వారి వద్దకు వెళ్లాలని నిర్ణయించుకొని 'జాతీయ మహిళా కమిషన్ మీ చెంతకు' అనే ఈ కార్యక్రమం ప్రారంభించి ఇప్పటివరకు మేము దాదాపు 100 జన సున్వాయ్ కార్యక్రమాలను పూర్తి చేశామన్నారు. మార్చి 8, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, మేము ఒకేసారి దేశవ్యాప్తంగా సుమారు 500 జిల్లాల్లో ఈ విచారణలు నిర్వహించాలని నిర్ణయింకొని, దీని ద్వారా సుమారు 15 నుండి 20 వేల కేసులను పరిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ రోజు ఇక్కడ కూడా చాలా మంది మహిళలకు న్యాయం జరుగుతుందని, వారు సంతోషంగా ఇంటికి వెళ్తారని ఆశిస్తున్నానన్నారు. మల్కాజిగిరి సిపి ఆఫీస్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 30 కేసుల హియరింగ్ జరిగిందని, అతి త్వరగా పరిశీలించి పరిష్కరిస్తామని, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఆర్డిఓ శ్యాంప్రకాష్, మల్కాజిగిరి ఎంఆర్ఓ సీతారాం, డిడబ్ల్యూఓ శారద, డిఆర్డిఓ సాంబశివరావు, డిఎం అండ్ హెచ్ఓ ఉమాగౌరి, జిల్లా మైనారిటి అధికారి కాంతమ్మ, జిల్లా హౌజింగ్ అధికారి రమణమూర్తి, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్‌కి జన్మదిన శుభాకాంక్షల





**( సూర్యాపేట జిల్లా)// హుజూర్ నగర్ : మీడియా టుడే ప్రతినిధి ఉప్మా రావు : మార్చి 12**

ఉమ్మడి నల్లగొండ జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్ జన్మదిన వేడుకలు హుజూర్ నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల పట్టణ పార్టీ ఆఫీస్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు విరివిగా...ప్రజలకు అందించే ప్రక్రియలో సోషల్ మీడియా వారియర్స్ ని భాగస్వామ్యం చేస్తూ..తనదైన శైలిలో ముందుకు కొనసాగుతున్నందుకు సేవలను గుర్తించి నేటి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఇదే సందర్భంగా...ఈరోజు హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు., టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీ.గెల్లి శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో.. పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మరియు హైదరాబాదులోని గచ్చిబౌలి, రాయదుర్గం లోని బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ దినేష్ చౌదరి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి , దినేష్ చౌదరి ఆశీస్సులు పొందినట్లు, మునుముందు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో.. దీ=హా పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి పసుపులేటి నరసింహారావు, హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి లంకెపల్లి నాగార్జున మరియు మాజీ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు లావుడ్య శ్రీను నాయక్, మండల దీ=హా సోషల్ మీడియా సభ్యులు నందిపాటి సోమయ్య, చిన్నపంగు పుల్లయ్య, అమరవరపు రవి, మిడతపల్లి శీను, పోలగాని భరత్ కుమార్ గౌడ్,కొత్త నాగయ్య, మాతంగి శ్రీను, పగిడి బాలరాజు, తదితరులు ఉన్నారు.

# అర్హులైన పేదలందరికీ పట్టాలివ్వాలి



( సూర్యాపేట జిల్లా )// హుజూర్ నగర్

మీడియా టుడే ప్రతినిధి ఉప్మా రావు : మార్చి 12

గురువారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో సిపిఐ ముఖ్యులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాల ధనుంజయ నాయుడు.. ఖమ్మం భూదాన బాధితులకు, హైదరాబాద్ ,వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని అన్నారు. ఇటీవల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు చూస్తుంటే కొంత తడపడుతున్నట్టుగా కనిపిస్తోందని, ఇప్పటికే ఒక దఫా రైతు బంధు ఎగనామం పెట్టారని మళ్ళీ రెండోసారి కూడా ఎగ నామం పెడుతున్నట్టుగా అనుమానాలు గోచరిస్తున్నాయని అన్నారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసిన మరుక్షణమే రైతు భరోసా జమ చేస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి బహిరంగంగా ప్రకటించి నెల రోజులు కావస్తున్నా ఈనాటికి ఒక్క రూపాయి కూడా రైతుల ఖాతాలో జమ చేయకపోవడం వల్లే ఈ అనుమానాలు గోచరిస్తున్నాయి అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. అసలు రైతు భరోసా వేస్తారా లేదా ప్రభుత్వం స్పష్టం చేయాలని, అలాగే యూరియా యాప్ వల్ల తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి రైతు కూడా తీవ్ర ఇబ్బంది పడుతున్నారని సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి స్వగ్రామంలో కూడా రైతులు అలవిగాని బాధలు అనుభవిస్తున్న విషయాన్ని ఆయన గమనించలేదా! కళ్ళు మూసుకొని పరిపాలన కొనసాగిస్తున్నారా?అని ఆయన ప్రశ్నించారు. ఒకటి రెండు పత్రికలు బాగా ఊదినంత మాత్రాన ప్రభుత్వానికి ఒరిగింది ఏమీ లేదని క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై వ్యతిరేకత ప్రారంభమైందని ముఖ్యంగా దేశానికి "వెన్నుముకైన రైతులను" ఇబ్బంది పెట్టడం సరి కాదని ఆయన హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కేంద్రాల్లో ఇందిరమ్మ ఇల్లు కేటాయించి గత ప్రభుత్వం కంటే మెరుగైన పనితీరు కల్పించకపోతే నేటి ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని ఆయన జోష్యం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ -గా లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకల రాజు శ్రీను, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమరాజు వెంకట్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, దోమకొండ మనోజ్ తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్‌పై యుద్ధం - మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**మాదకద్రవ్యాల వినియోగం భవిష్యత్తుకు ప్రమాదం: డీఎస్పీ రవీందర్ రెడ్డి**

**మణుగూరు ,మార్చి 12(మీడియా టుడే):**

ప్రజా పాలన – ప్రజా ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మణుగూరు డీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మణుగూరు డీఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, యువతకు డ్రగ్స్ ప్రమాదాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ,సమాజంలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తోందని పేర్కొంటూ, వాటి ప్రమాదాలపై అవగాహన కల్పించడం చాలా అవసరమని తెలిపారు.విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక దుష్పరిణామాల గురించి వివరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి వినియోగాన్ని పూర్తిగా నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు.యువత తమ భవిష్యత్తును కాపాడుకోవాలంటే మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఎక్కడైనా డ్రగ్స్ వినియోగం గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.సమాజంలో డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రజలు,




విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పోలీస్ అధికారులు పేర్కొన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు యువతలో చైతన్యం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి రవీందర్ రెడ్డి, సీఐ నాగబాబు,నార్కోటిక్ డీఎస్పీ రమేష్, ఉప సర్పంచ్ సురేష్, ఎస్సై నగేష్ కుమార్, ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి, సెక్షన్ ఆఫీసర్ ఎండి ముజాహిద్దీన్, చంద్రశేఖర్ బీట్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# రెజ్లింగ్ క్రీడాకారులకు ఐటిడిఏ పీవో బి.రాహుల్ ప్రోత్సాహం




**భద్రాచలం,మార్చి 12(మీడియా టుడే):**

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువు పూర్తి చేసుకున్న ఆలెం వెంకటప్రసాద్, కురుస నవీన్ వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచి ముఖ్యంగా రెజ్లింగ్ క్రీడపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రస్థాయిలోనే కాక అంతర్జాతీయ స్థాయిలో కూడా పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.గురువారం తన చాంబర్‌లో ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుర్గుజలోని గాంధీ స్టేడియంలో నిర్వహించనున్న ఆల్ ఇండియా ట్రైబల్ కెలో ఇండియా రెజ్లింగ్ పోటీల్లో పాల్గొననున్న ఆలెం వెంకటప్రసాద్, కురుస నవీన్‌లకు ఐటిడిఏ తరఫున రెజ్లింగ్‌కు సంబంధించిన క్రీడా కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా పీవో బి.రాహుల్ మాట్లాడుతూ, రెజ్లింగ్ వంటి సంప్రదాయ క్రీడలను ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి యువకులు ముందుకు రావాలని సూచించారు. కెలో ఇండియా క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో త్వరలోనే రెజ్లింగ్ క్రీడలను ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.క్రీడా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రెజ్లింగ్‌లో ఉన్న నైపుణ్యాలను నేర్పించి జాతీయ స్థాయిలో పాల్గొనేలా తీర్చిదిద్దాలని ఆయన అధికారులను సూచించారు. గిరిజన ప్రాంతాల నుంచి మరింత మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ఐటిడిఏ పూర్తి సహకారం అందిస్తుందని పేర్కొన్నారు.

# దైవ దర్శనం పేరిట విశ్రాంత ఉద్యోగిని మోసం చేసిన పూజారి

**బోయిన్ పల్లి, ఎస్ఐ. రమాకాంత్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే : మార్చి 12**

తిరుపతి టిక్కెట్లు, ట్రైన్ టికెట్లు బుక్ చేస్తానని మోసం చేసిన పూజారి. వివరాలు వెల్లడించిన బోయిన్ పల్లి, ఎస్ఐ రమాకాంత్ ట్రైన్ టిక్కెట్లు బుక్ చేస్తానని ఫోన్ తీసుకుని రూ.18.46,885 లక్షలు బదిలీ చేసుకున్న పూజారి సాయి తరుణ్..గంగాధర మండలం ఓద్వారం గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయానికి ప్రతి రోజు దర్శనానికి వెళ్తున్న ఒక విశ్రాంత ఉద్యోగితో పరిచయం ఏర్పరచుకున్న సాయి తరుణ్ అనే ఆలయ పూజారి... తిరుపతి దర్శనం, ట్రైన్ టిక్కెట్లు బుక్ చేస్తానని బాధితుడి ఫోన్ తీసుకుని, పాస్వర్డ్ తెలుసుకుని, మేస్సేజ్ లు రాకుండా చేసిన సాయి తరుణ్..తిరుపతి దర్శనం టికెట్ల పేరుతో ప్రతిరోజూ ఫోన్ తీసుకుని, బాధితుడి ఖాతా నుండి 30 విడతల్లో రూ.18.46 లక్షల రూపాయలను ఇల్లంతకుంట మండలం నర్సక్కపేట గ్రామానికి చెందిన దామెర హరీష్ అనే వ్యక్తికి పంపిన పూజారి..డబ్బులు అవసరమయ్యి బ్యాంకుకు వెళ్లగా, అకౌంట్లో డబ్బులు లేవని అధికారులు చెప్పడంతో స్టేట్మెంట్ తీసి చూడగా, రోజు ఉదయం 9 గంటలలోపు రూ.99,999 బదిలీ అయినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించిన బాధితుడు హరీష్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని పరారీలో ఉన్న పూజారిని పట్టుకునేందుకు పోలీస్‌లు గాలింపు చర్యలు చేస్తున్నట్లు బోయిన్ పల్లి ఎస్ఐ రమాకాంత్ తెలిపారు

## పలువురిని పరామర్శించిన కొండా లక్ష్మణ్



**జగిత్యాల మీడియా టుడే- మార్చ్ 12**

జగిత్యాల పట్టణ పరిధిలోని 16వ వార్డుకు చెందిన అంజన్న ఇటీవల కొండగట్టు పరిసర ప్రాంతంలో బైక్ యాక్సిడెంట్ కి గురి కాగా వారి ఆరోగ్య బాగోగులు తెలుసుకొని హాస్పిటల్ యాజమాన్యంతో తదుపరి చికిత్స గురించి మాట్లాడి, బాధిత కుటుంబానికి భరోసా కల్పించిన కేఎల్ గ్రూప్ అధినేత కొండ లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో జంబుక శివ సుంచు సురేష్ పాల్గొన్నారు

## సింగరేణి కార్మిక సంక్షేమానికి

# కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

**గుర్తింపు సంఘం చేతకాని తనమే సింగరేణికి ఈ దుస్థితి - ఐఎన్టియూసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్.**




**మణుగూరు ,మార్చి 12(మీడియా టుడే):**

మణుగూరు ఏరియాలో సింగరేణి కార్మికుల సమస్యలు, సంక్షేమ అంశాలపై బుధవారం జనరల్ బాడీ సమావేశం సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టియూసి సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో చర్చించి కార్మికుల సంక్షేమానికి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. ఉద్యోగాల వయోపరిమితిని 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచడం, కాంట్రాక్టు కార్మికులకు బోనస్ అమలు, రూ.1 కోటి ప్రమాద బీమా, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం, నైని బొగ్గు గని ఉత్పత్తి ప్రారంభం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేసిందని పేర్కొన్నారు. అలాగే కార్మికుల సొంత ఇంటి పథకం, పర్క్‌పై ఆదాయపన్ను మాఫీ వంటి ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వం చర్చలు జరుపుతోందని, త్వరలోనే వాటికి పరిష్కారం చూపుతామని అన్నారు.

**సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ,**

సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఐఎన్టియూసి నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తోందని తెలిపారు. పర్క్‌పై ఆదాయపన్ను మాఫీ, కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు, మెడికల్ బోర్డు పునరుద్ధరణ వంటి అంశాలపై ఐఎన్టియూసి జాతీయ అధ్యక్షుడు డా. జి. సంజీవ రెడ్డి నాయకత్వంలో కృషి జరుగుతోందని చెప్పారు. గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు పూర్తయినా కార్మికుల సమస్యలపై దృష్టి పెట్టకుండా గుర్తింపు సంఘం రాజకీయ ప్రయోజనాలకే పరిమితమైందని విమర్శించారు. ధర్నాలు, దొంగ దీక్షలు అంటూ కార్మికులను మోసం చేయడానికి ప్రయత్నిసు _న్నారని మండిపడ్డారు.మున్సిపల్ ఎన్నికల్లో అక్రమ పొత్తులు పెట్టుకోవడం, స్ట్రక్చర్ మీటింగ్‌ను బహిష్కరించడం కార్మిక సంఘం బాధ్యతలకు విరుద్ధమని పేర్కొన్నారు. ప్రాతినిధ్య సంఘంగా ఐఎన్టియూసి చొరవతోనే మళ్లీ సమావేశం ఏర్పాటు చేయించామని తెలిపారు. గత పదేళ్లుగా సింగరేణిని దోచుకున్న బీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ నాయకత్వాన్ని కార్మికులు తిరస్కరిస్తున్నారని అన్నారు. రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ అనుబంధ ఐఎన్టియూసిని భారీ మెజారిటీతో గెలిపించాలని కార్మికులను కోరారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, ధర్మపురి, శంకర్ రావు, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ దాస్, రీజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, ఏరియా వైస్ ప్రెసిడెంట్లు రజాక్, పీతాంబరం, కోటేశ్వర్ రావు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ క్రాంతి కుమార్, సెంట్రల్ సెక్రటరీ బాలు, మండల కాంగ్రెస్ నాయకుడు నవీన్, టౌన్ కాంగ్రెస్ నాయకుడు శివ సైదులు, సర్పంచ్ ఎనిక శ్వేత తదితర నాయకులు, కార్యకర్తలు, కాంట్రాక్ట్ కార్మికులు, మహిళా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పబ్లిక్ టాయిలెట్ నిర్మాణంపై స్థానికుల అభ్యంతరం

**టాయిలెట్ వద్దు.. ఇబ్బందులు పడలేం - 25వ వార్డు ప్రజల ఆందోళన**

**కోదాడ, మార్చి 12 (మీడియా టుడే)–:**

కోదాడ పట్టణంలోని 25వ వార్డు చేపల మార్కెట్ సమీపంలో పబ్లిక్ టాయిలెట్ నిర్మాణ ప్రతిపాదనపై వార్డు కౌన్సిలర్, స్థానికులు మండిపడుతున్నారు. గత పదేళ్లుగా వినియోగంలో లేని పాత టాయిలెట్‌ను కూల్చివేసిన అధికారులు, అదే స్థలంలో మళ్లీ కొత్తది నిర్మించాలని చూడటం సరికాదన్నారు. రాత్రివేళల్లో అసాంఘిక కార్యకలాపాలు, మద్యం సేవించడం వంటివి సాగుతున్నాయన్నారు. ఇరుకైన గల్లీ కావడంతో వర్షం వస్తే నీరు నిలిచి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపాలిటీ నుంచి బస్టాండ్ వరకు పలు టాయిలెట్లు అందుబాటులో ఉన్నాయని అవే వాడకంలో లేవని వార్డులో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయమంటే నిధులు లేవని చెప్పే కమిషనర్ ప్రజలకు ఉపయోగపడని చోట నిధులు ఖర్చు చేయడం దుర్వినియోగమేనని విమర్శించారు. తమ అభ్యర్థనను



కాదని ఇక్కడ టాయిలెట్ నిర్మించాలని చూస్తే ఊరుకోమన్నారు.ఎట్టి పరిస్థితుల్లో టాయిలెట్ నిర్మించ కుండా అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ బాబా తాబుసం, జంపాల భద్రయ్య, భూలక్ష్మి, రామకృష్ణ, శ్రీనివాసరావు, మజీద్, ముత్యాలరావు, జాన్ బీ తదితరులు పాల్గొన్నారు

# అత్యుత్తమ సేవలకు గాను సుధా బ్యాంకుకు 5 స్టార్ రేటింగ్

**ఖాతాదారులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం**


**మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్**



**కోదాడ, మార్చి 12 (మీడియా టుడే)-:**
తమ బ్యాంకు ఖాతాదారులకు అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను అంతర్జాతీయ హై క్వాలిటీ హైమ్ రేటింగ్ సంస్థ ఫైవ్ స్టార్ రేటింగ్ ప్రకటించిందని సుధా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ తెలిపారు. గురువారం కోదాడ పట్టణంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత 26 ఏళ్లుగా 300 కోట్ల టర్నోవర్ తో 9 శాఖలలో ఖాతాదారులకు నమ్మకమైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం రుణాలు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నామన్నారు. కమర్షియల్ బ్యాంకులకు దీటుగా తక్కువ వడ్డీకే బంగారం, ఇండ్లు, వ్యక్తిగత, వ్యాపార రుణాలు అందిస్తున్నామని ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిపాజిట్లపై అధిక వడ్డీ చెల్లిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో చైర్మన్ మీలా మహాదేవ్,వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్ర శేఖర్,డైరెక్టర్ లు తోట శ్యామ్, స్వామి వెంకటేశ్వర్లు, ఇరుకుల్ల చెన్న కేశవ రావు, వెంపటి వెంకట రమణ,బ్యాంక్ మేనేజర్ చెన్నూరు. రవి కుమార్, మరియు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు..

## గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వలపై కఠిన చర్యలు

**- కలెక్టర్ అంకిత్**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మర్చి12(మీడియా టుడే):**
జిల్లాలో గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్‌కు తరలింపులను సహించబోమని జిల్లా కలెక్టర్ అంకిత్ హెచ్చరించారు. గురువారం ఐడీఓసి కార్యాలయంలో వ్యవసాయ, ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖల పనితీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు.వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లాలో సాగు పరిస్థితులు, ప్రధాన పంటల వివరాలు, రైతులకు అందుతున్న ప్రభుత్వ పథకాల అమలుపై వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా రైతు భరోసా, రైతు బీమా పథకాల అమలు, లబ్ధిదారుల వివరాలపై సమగ్ర సమాచారం అందించాలని ఆదేశించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇరిగేషన్ శాఖ అధికారులతో జిల్లాలోని చెరువులు, కాలువలు, ప్రాజెక్టులు, ఆయకట్టు విస్తీర్ణం, సాగునీటి లభ్యతపై సమీక్షించారు. నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించి రైతులకు సాగునీరు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.పౌరసరఫరాల శాఖకు సంబంధించి జిల్లాలోని రేషన్ దుకాణాల పనితీరు, సన్నబియ్యం పంపిణీ, నిల్వలు, సరఫరా పరిస్థితులపై సమీక్షించి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి నాణ్యమైన రేషన్ సరుకులు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లాలో గ్యాస్ నిల్వల పరిస్థితిని కూడా కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో గ్యాస్ కొరత లేదని, వినియోగదారులు అధిక బుకింగ్ చేయడం వల్ల కొన్నిచోట్ల తాత్కాలిక సమస్యలు తలెత్తుతున్నాయని అధికారులు తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం, బ్లాక్ మార్కెట్‌లో విక్రయించడం వంటి చర్యలను అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అక్రమ నిల్వలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, మేనేజర్ త్రినాధ్ బాబు, ఇరిగేషన్ ఈఈ అర్జునరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే మార్చి 12**
తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శివారులోని డా . బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలను కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశా లలోని పలు విభాగాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ముందుగా కళాశాలలోని సాయిల్ సైన్స్, ఎంటమాలజీ, జెనెటిక్స్, ప్లాంట్ బ్రీడింగ్ విభాగాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడ నిర్వహిస్తున్న మట్టి, నీటి నమూనాల విశ్లేషణ విధానాలు, హాని కలిగించే కీటకాలు, వాటి నివారణ పద్ధతులపై అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు.పంటల మెరుగైన రకాలను అభివృద్ధి చేయడానికి చేపడుతున్న పరిశోధన కార్యక్రమాలపై అధ్యాపకులు విద్యార్థులు కలెక్టర్ కు వివరించారు.మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి కళాశాలలో అందుతున్న వసతులు, మౌలిక సదుపాయాల కల్పన గురించి ఆరా తీశారు. సందర్శనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, కళాశాల అసోసియేట్ డీన్ సునీత దేవి, తదితరులు ఉన్నారు.

# 28న జాతీయ లోక్ అదాలత్

**- కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మర్చి12(మీడియా టుడే):**
తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల మార్చి 28న (శనివారం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టుల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కక్షిదారులు తమ పెండింగ్ కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించు కునేందుకు లోక్ అదాలత్ ఒక మంచి అవకాశం అని పేర్కొన్నారు. ఇరుపక్షాల అంగీకారంతో కేసులు తక్షణమే పరిష్కారమవుతాయని, దీని ద్వారా కోర్టుల చుట్టూ సంవత్సరాల తరబడి తిరగాల్సిన అవసరం ఉండదని తెలిపారు. లోక్ అదాలత్‌లో ఇచ్చే తీర్పు తుది తీర్పుగా పరిగణించ బడుతుందని, దానిపై మళ్లీ అప్పీల్‌కు వెళ్లే అవకాశం ఉండదని వివరించారు.లోక్ అదాలత్‌లో రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు (చీ× ాాషి), బ్యాంకు రికవరీ కేసులు, మోటార్ వాహన ప్రమాద నష్టపరిహార కేసులు (వీమ్రా), వివాహ బంధానికి సంబంధించిన కేసులు, ఆస్తి పంపకాల వివాదాలు, అద్దె వివాదాలు, ఇతర సివిల్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్,ఈ-చలాన్ కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, టెలిఫోన్ కేసులు, మనోవర్తి కేసులు, గొడవలకు సంబంధించిన కేసులు తదితరాలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.జిల్లాలోని కక్షిదారులు, ప్రతివాదులు తమ న్యాయవాదుల ద్వారా లేదా నేరుగా సంబంధిత కోర్టులను సంప్రదించి తమ కేసులను లోక్ అదాలత్ జాబితాలో చేర్చుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కోర్టుల చుట్టూ తిరిగే శ్రమను, ఖర్చును తగ్గించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ కోరారు.

# హృద్రోగికి పునర్జన్మ ఆఫ్-పంప్ బైపాస్ విజయవంతం

**యశోద హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య సేవలు**

**యశోద హాస్పిటల్ లో క్లిష్టమైన ఆపరేషన్లు సైతం విజయవంతంగా చేశాం**

**గుండె శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ వెంగల్ రెడ్డి**

**కోదాడ, మార్చి 12 (మీడియా టుడే)-:**
తీవ్రమైన గుండె జబ్బుతో పాటు దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్న 61 ఏళ్ల మహిళకు మలక్‌పేట్ యశోదా హాస్పిటల్‌లో అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్స నిర్వహించి ప్రాణాలు కాపాడినట్లు ప్రముఖ గుండె శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ వెంగల్ రెడ్డి తెలిపారు. గురువారం కోదాడ పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాన రక్తనాళాల్లో అడ్డంకులు ఉండటం, షుగర్, బీపీ వంటి సమస్యల వల్ల ఈ కేసు అత్యంత ప్రమాదకరంగా మారిందన్నారు. గుండెను ఆపకుండా నిర్వహించే 'ఆఫ్-పంప్' పద్ధతిలో బైపాస్ శస్త్రచికిత్స చేసి రోగిని ప్రాణాపాయం నుంచి రక్షించామన్నారు. శస్త్రచికిత్స జరిగిన రోజే వెంటిలేటర్ తొలగించామని, ప్రస్తుతం ఆమె పూర్తి ఆరోగ్యంతో ఉన్నారని వివరించారు. అత్యాధునిక సాంకేతికత, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో ఎంతటి క్లిష్టమైన కేసులనైనా విజయవంతంగా పూర్తి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ అన్ని




రకాల వసతులు, వైద్య బృందం ఉన్న ఆసుపత్రులలో చికిత్స చేసుకోవాలన్నారు. అతి త్వరలోనే జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు కోదాడలో మెగా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం లక్ష్మణ్ శ్రీకాంత్, సీనియర్ మేనేజర్ వాసు కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# మోడల్ కాలనీగా వెలుగుమట్లను తీర్చిదిద్దుతాం

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**-ఉగాది లోపు విద్యుత్ సరఫరా పనులు పూర్తి - పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా చర్యలు.**

**-వెలుగుమట్ల భూదాన్ భూములలో 38 ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల.**





**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
తెలంగాణ రాష్ట్రంలోనే మోడల్ కాలనీగా వెలుగుమట్లను తీర్చి దిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం వెలుగుమట్ల భూదాన్ భూములలో 38 ఇండ్ల నిర్మాణ పనులకు ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు.

**ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ**
పేదరికం ఆసరా చేసుకొని ధనార్జన కోసం దళారులను అడ్డుపెట్టి ఇతర జిల్లా, రాష్ట్రాల వారిని రెచ్చగొట్టి ఫేక్ డాక్యుమెంట్ లతో భూమి పేదలకు మోసపూరితంగా అప్పగించారని తెలిపారు. 1953 లో ఆసామి 31 ఎకరాల 7 గుంటల భూమి దానం చేశారని తెలిపారు.గత 8 సంవత్సరాల కాలంలో అనేక సమస్యలు పేదలు ఎదుర్కొన్నారని, త్రాగునీటి, విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పన లేకుండా బాధలు పడ్డారని తెలిపారు. కరెంట్, మంచి నీరు ప్రతి అంశానికి డబ్బులు డిమాండ్ చేస్తూ మాఫియా నడిపించారని మంత్రి తెలిపారు. పేదలను దిన దిన గండం నుంచి కాపాడాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించిందని అన్నారు. భూదాన్ భూములు ఆక్రమించుకోవాలని సిసిఎల్ఏ ఇచ్చిన ఆదేశాల ప్రకారం కూల్చివేతలు జరిగాయని అన్నారు. మోడల్ కాలనీగా వెలుగు మట్లను తీర్చి దిద్దుతామని, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన తల్లి సోనియాగాంధీ పుట్టిన రోజు డిసెంబర్ 9 నాటికి కాలనీ పూర్తి చేస్తామని తెలిపారు. పేదలకు పంచిన తర్వాత మిగిలిన భూమిలో స్కూల్, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. నిరుపేదలకు సున్నా వడ్డీతో రుణాలు అందిస్తామని తెలిపారు. పేదలకు ఇంటి నిర్మాణంలో హౌసింగ్ శాఖ సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. వెలుగుమట్ల లేఔట్ లో కరెంటు పోల్స్, విద్యుత్ సరఫరా పనులు యుద్ధ ప్రాతిపదికన ఉగాది లోపు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి పైప్ లైన్ పనులు చేపట్టాలన్నారు. దళారులకు ఎవరు ఎంత డబ్బులు ఇచ్చారు వివరాలు పోలీసు అధికారులకు అందించాలని అన్నారు. ప్రజలను మోసం చేసిన ఎవరిని విడిచి పెట్టే సమస్య లేదని కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, హౌజింగ్ పిడి శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## జిల్లాలో మత్స్యకారులకు శుభవార్త సబ్సిడీపై ఐస్‌బాక్స్‌తో కూడిన మోటార్ సైకిళ్లు

**జిల్లాకు 13 యూనిట్లు కేటాయింపు**

**జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం. సౌజన్య**




రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే: మార్చి 12:

జిల్లా మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి మరియు చేపల రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన' (పీఎంఎంఎస్‌వై) కింద జిల్లాకు ఐస్‌బాక్స్‌తో కూడిన మోటార్ సైకిళ్లు మంజూరైనట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం. సౌజన్య ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 500 యూనిట్లు మంజూరు కాగా, రాజన్న సిరిసిల్ల జిల్లాకు 13 యూనిట్లను ప్రభుత్వం కేటాయించింది. జిల్లాకు కేటాయించిన 13 యూనిట్లలో సామాజిక వర్గాల వారీగా ఈ క్రింది విధంగా రిజర్వేషన్లు ఉంటాయి. సాధారణ వర్గం ( జనరల్ ) 08 యూనిట్లు, మహిళలకు 02 యూనిట్లు, షెడ్యూల్డ్ కులా లు (ఎస్సి) 02 యూనిట్లు, షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) 01 యూనిట్. అర్హులైన మత్స్యకారులు తమ దరఖాస్తులను అవసరమైన ధ్రువపత్రాలతో జతచేసి జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో సమర్పించాలి. అందిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన 'జిల్లా స్థాయి కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తుంది. ఈ కమిటీలో మత్స్యశాఖ అధికారితో పాటు లీడ్ బ్యాంక్ మేనేజర్, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ప్రతినిధులు మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. జిల్లా స్థాయి కమిటీ ఆమోదించిన దరఖాస్తులను ఈ నెల 16 సోమవారం లోపు రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి పంపాల్సి ఉంటుంది. కావున, ఆసక్తి గల మత్స్యకారులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరింత సమాచారం కోసం రాజన్న సిరిసిల్ల జిల్లా మత్స్యశాఖ అధికారి కార్యాలయాన్ని సంప్రదించవలసిందిగా తెలిపారు ఈ అవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకొని తమ ఆదాయ వనరులను మెరుగుపరుచుకోవాలని జిల్లా మత్స్య శాఖ అధికారి , ఎం . సౌజన్య .సూచించారు

## పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేయాలి

**ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

**గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి 99 రోజుల కార్యాచరణ కీలకం: కలెక్టర్ అంకిత్**

**ప్రజలకు సంక్షేమ పథకాలు చేరేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మర్చి12(మీడియా టుడే):

పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడం ప్రతి ప్రజా ప్రతినిధి బాధ్యత అని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన సర్పంచులు, వార్డు సభ్యులు,ఇతర ప్రజా ప్రతినిధుల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తన పాటతో సభలో పాల్గొన్న వారందరినీ ఉత్సాహపరిచారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికి చేరేలా ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం గొప్ప బాధ్యతగా భావించి సేవే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పరిష్కరించాలని అన్నారు.

**జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ,**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం, రోడ్డు భద్రత, సంక్షేమ పథకాల అమలు, బాలల భద్రత, మాదకద్రవ్యాల నివారణ, వ్యవసాయం, విద్య, యువత మరియు క్రీడలు, మహిళల సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం, ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి చేరేలా చూడడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు.మేయర్ గణేష్ మాట్లాడుతూ,ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే అవకాశం కలుగుతుందని అన్నారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ:ఈ 99 రోజుల కార్యాచరణ ద్వారా గ్రామాలు, పట్టణాల్లో ఉన్న ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు మంచి వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు.అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ:ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ శాఖల పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై అవగాహన కల్పించడమే ఈ శిక్షణ ప్రధాన లక్ష్యమని తెలిపారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం, సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై అన్ని శాఖల అధికారులు ఈ శిక్షణలో వివరాలు అందిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ స్థాయికి తీసుకువెళ్లడంలో ప్రజా ప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను క్లీన్ అండ్ గ్రీన్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పని చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ,,ఏ డి ఎం ఏ జిల్లా నోడల్ అధికారి జోత్స్న, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ లలిత కుమారి,ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, అశ్వరావుపేట మున్సిపల్ చైర్ పర్సన్ జూపల్లి శశికళ, ,ఆర్ డి ఓ మధు, గృహ నిర్మాణ శాఖ పి డి రవీందర్ నాథ్, వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, డి సి హెచ్ ఓ రవిబాబు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, డి పి ఓ సుధీర్ అన్ని శాఖల జిల్లా అధికారులు నూతనంగా సర్పంచులు వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందేలా ప్రజా ప్రతినిధులు పని చేయాలి

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**

**-శిక్షణ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలి.- -గ్రామ పంచాయతీ నిధులను ప్రణాళిక బద్ధంగావినియోగించాలి.**

**-ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్**






**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఫలానా నాయకుని హయంలో మా ప్రాంతం బాగా అభివృద్ధి చెందిందని ప్రజల మన్ననలు పొందేలా ప్రజా ప్రతినిధులు పని చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గురువారం ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు, మునిసిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ లు, ఇతర ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

**ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ**

మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి, రాష్ట్ర కేబినెట్ ఆలోచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నామని, ప్రజల కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గురించి అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన లబ్ధిదారు లకు అవి చేరేలా చూడాలని తెలిపారు.డబ్బు సంపాదించడం కోసం ప్రజా ప్రతినిధులు ఎవరు రాజకీయంలోకి రాలేదని అన్నారు. సర్పంచ్ నుంచి కలెక్టర్ వరకు ప్రజలకు సేవ చేసే అవకాశం భగవంతుడు మనకు అందించారని, మనం అధికారంలో ఉన్న సమయంలో గ్రామంలో మంచి అభివృద్ధి జరిగింది, మంచి పనులు జరిగాయనే మంచి పేరు సంపాదించాలని తాపత్రయ పడతామని మంత్రి అన్నారు.ఓట్లు వేసిన ప్రజలకు మంచి చేయాల్సిన బాధ్యత మనపై నేడు ఉందని అన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం కొంత సమయం కేటాయిస్తే క్షేత్రస్థాయిలో మంచి మార్పు కనిపిస్తుందని అన్నారు. పాలక వర్గాలు లేక గ్రామాలకు నిధులు రాలేదని, గత నెలన్నర కాలంలో పెద్ద ఎత్తున నిధులు విడుదల అయ్యాయని, మార్చి 31 లోపు మరిన్ని నిధులు విడుదల అవుతాయని మంత్రి తెలిపారు. ప్రతి గ్రామానికి జనాభా ఆధారంగా 5 లక్షల నుంచి 60 లక్షల రూపాయల వరకు నిధులు విడుదల అయ్యాయని, ఈ నిధులు ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని అన్నారు. చట్ట పరిధిలో నిధులను సద్వినియోగం చేయాలని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకుండా కాపలాదారుగా ఉండాలని తెలిపారు.పేద ప్రజలకు నిరంతరం మంచి చేసే విధంగా, రాజకీయాలకతీతంగా ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉంటాయని, ప్రస్తుతం గెలిచిన ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి ఆ ప్రాంతాల అభివృద్ధి కోసం పని చేయాలని కోరారు. ప్రతి ప్రాంత అభివృద్ధికి పార్టీలకతీతంగా తన సహకారం ఉంటుందని ఆయన తెలిపారు. రాబోయే వేసవిలో త్రాగునీటి సమస్య ఏ గ్రామంలో లేకుండా ఉండే విధంగా అధికారులు, నూతన ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని మంత్రి సూచించారు. గ్రామ పంచాయతీకి విడుదలైన నిధులు సద్వినియోగం అయ్యే విధంగా ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు తెలిపారు.గ్రామాలలో సమస్యలు కేవలం డబ్బుతో మాత్రమే పరిష్కారం కావని అన్నారు. సిసి రోడ్ల, డ్రైయిన్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టడం చాలా కీలకమని అన్నారు. గ్రామాలలో నిర్మించే నూతన రోడ్లు, డ్రైయిన్ సమయంలో అధికారులు ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ అధికంగా ఉండాలని, ఎక్కడ కూడా మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. ప్రజలతో నిరంతరం ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉంటూ సమయస్ఫూర్తితో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని అన్నారు. నేటి శిక్షణ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు సరిగ్గా వినియోగించు కోవాలని సూచించారు.

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**


రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం విజయవంతం చేసేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయడం కీలకమని తెలిపారు. 99 రోజుల కార్యక్రమం పై స్థానిక ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నేడు ఈ శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులకు గుర్తింపు కార్డులు, 99 రోజుల కార్యక్రమంపై మెటీరియల్ అందించామని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల పాటు 10 థీమ్స్ లో చేపట్టే ప్రోగ్రాంలలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం, ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలైన వివిధ సంక్షేమ, అభివృద్ధి పనుల అమలు గురించి అవగాహన, పంచాయతీ, మున్సిపల్ చట్టాల గురించి కూడా శిక్షణ అందిస్తామని కలెక్టర్ తెలిపారు. నేటి శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటే క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. ఇంటరాక్టివ్ సెషన్ లాగా నేటి శిక్షణ కార్యక్రమం ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమకు ఉన్న సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

**సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ**

నూతనంగా ఎన్నికైన సర్పంచ్, పట్టణ ప్రాంత ప్రజా ప్రతినిధులకు విధి నిర్వహణ, ప్రభుత్వ ముఖ్యమైన కార్యక్రమాలు ప్రజలకు అందించేందుకు ఉన్న నిబంధనలు విధివిధానాల గురించి తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో 99 రోజుల కార్యాచరణ చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి తమ గ్రామం, మున్సిపల్ వార్డు/డివిజన్ పరిధిలో నిబంధనల ప్రకారం బాగా పనిచేసి జాతీయస్థాయిలో ఆదర్శ వంతంగా తీర్చిదిద్దాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, పంచాయతీ రాజ్ డిప్యూటీ కమీషనర్, జిల్లా ప్రత్యేక అధికారిణి విద్యాలత, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిపిఓ రాంబాబు, డిఆర్డిఓ కె. శ్రీరామ్, సిపిఓ ఏ. శ్రీనివాస్, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రామారావు, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. విజయలక్ష్మీ, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు నాయక్, ఎంపీడీఓలు, సంబంధిత అధికారులు, సర్పంచులు, మునిసిపల్ చైర్ పర్సన్లు, వార్డు కౌన్సిలర్ లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ ప్రతినిధులు**



**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 12,మీడియా టుడే.**

వరంగల్ జిల్లా గీసుకొండలోని ఎస్ఎస్ గార్డెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ చైర్పర్సన్ పెండం శ్రీలక్ష్మీ రామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా మరియు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు మరింత సమర్థవంతంగా అందేలా చేయడం, స్థానిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ పెండం శ్రీలక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికను ప్రతి ఒక్కరు కలిసికట్టుగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సూచనల మేరకు మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి ప్రతిరోజు తమ తమ వార్డుల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నామని తెలిపారు. వార్డుల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, వీధి దీపాలు వంటి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజంగా అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని, మహిళలకు ప్రాధాన్యతనిస్తూ అమలు చేస్తున్న పథకాల ద్వారా వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తోడ్పాటు అందుతున్నదని పేర్కొన్నారు. నర్సంపేట పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు.ప్రజల వద్దకు ప్రభుత్వ సేవలను నేరుగా తీసుకెళ్లడం, క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించడం ఈ 99 రోజుల కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ప్రజల సహకారంతో నర్సంపేటను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మాదాసి రవి, ఎలకంటి విజయ్, అయూబ్ ఖాన్, పొన్నాల నరసింహ, ముత్తినేని వెంకన్న, భూక్య మాతృ రాథోడ్, ఏవూరీ శ్రీనివాస్, కొత్తకొండ మేఘన, కొంపెల్లి వీణ, వేముల సంధ్య, పొన్నాల మనిషా, దొంగల రజిత, చీకటి స్వరూప, ఇస్లావత్ రమా, శ్రీరామోజు రోజా, బాణాల ప్రసన్న, వేల్పుల శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గూడూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తనిఖీ



**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా మార్చ్ 12)**
మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గూడూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను కోఆర్డినేటర్ చింత రమేష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి వైద్య సేవలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.మొదటగా డాక్టర్లు, వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించిన ఆయన, ఆపరేషన్ థియేటర్, ఓపీ విభాగం, రోగుల వార్డులను సందర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. రోగులకు అందిస్తున్న భోజనాన్ని కూడా పరిశీలించి రుచి చూశారు.ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరగడానికి డాక్టర్లు మరింత శ్రద్ధతో సేవలు అందించాలని ఆయన సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి ఆధార్ కార్డు తీసుకురావాలని సూచించగా, రోగులతో మర్యాదగా వ్యవహరించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి తెలిపారు.అలాగే ఆసుపత్రి పరిసరాల్లో శానిటేషన్ మరియు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో చింత రమేష్, డాక్టర్ వీరన్న కలిసి మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించి పెంచే బాధ్యతను సిబ్బంది తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు లక్ష్మణ్, నవత, హెడ్ నర్సులు ఇంద్ర, సుజయ, మంజులరాణి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న కొండ లక్ష్మణ్



**జగిత్యాల మీడియా టుడే- మార్చి 12**
జగిత్యాల పట్టణంలోని గజిభీమ్ కార్ బాలాజీ ఉమా గార్ల ప్రథమ పుత్రిక జ్యోత్స్నబిరాజు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కేఎల్ గ్రూప్ అధినేత కొండ లక్ష్మణ్ ఆయన వెంట పలువురు బిజెపి కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## కేజీబి విద్యాలయాలన్నీ తనిఖీ చేసిన జిసిడిఓ.. రూబీ

**మీడియా టుడే మధిర:**



ఎర్రుపాలెం మండల కేంద్రంలోని స్థానిక కేజీబీ విద్యాలయాన్ని గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ అధి కారిని రూబీ గురు వారం అకస్మికంగా తనిఖీ చేశారు. పెంచిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని, విద్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది సమయపాలన పాటించి విద్యార్థులకు విజ్ఞతతో కూడినవిద్య బోధన అందించాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఎస్ఓ సరితతో కలిసి దస్త్రాలను తనిఖీ చేసి వంటశాలను, మరుగుదొడ్లనులను, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి లోటుపాట్లను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఇంటర్ పరీక్ష లు రాస్తున్న విద్యార్థులను పరీక్షలు ఎలా రాస్తున్నారని ప్రశ్నించారు. ఇష్టంతో చదివితే కష్టమైన అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని దానివల్ల చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థునులు తదితరులు పాల్గొన్నారు

# ఇంట్లో అక్క శవం

### విషాదంలో ఇంటర్ పరీక్ష రాసిన చెల్లెలు

**మీడియా టుడే మధిర:**



విధి వంచిత విచిత్రమైన దుర్ఘటనలు ఎప్పుడు ఏ రీతిగా సంభవించునో ఎవ్వరెరుంగుదురు .మధిర ప్రాంతానికి చెందిన దెందుకూరు పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న స్వర్గం శ్రీనివాసరావు కుమార్తె చంద్రహాసిని అనే విద్యార్థిని గురువారం ఖమ్మం లో ఇంటర్ ఫస్టియర్ పరీక్షకు పుట్టెడు దుఃఖంలో హాజరైంది. ఇంట్లో శవం ఖమ్మంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్ష,ఇది తన జీవితానికి అగ్ని పరీక్ష.మధిర సమీపంలో ఇల్లందుల పాడు బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె అక్క శరణ్య దురదృష్టవశాదు ప్రమాదానికి గురై మృత్యువాత పడింది. ఈ దుర్ఘటనలో కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగి పోయారు. అయితే తన భవిష్యత్తుకు సంబంధించిన విద్యను ఆపకూడదని మనోసంకల్పంతో, దృఢ చిత్తంతో ఊబికి వస్తున్న కన్నీళ్లను కంట్రోల్ చేసుకొని చంద్ర హాసిని ఖమ్మం పరీక్ష కేంద్రానికి వెళ్లి ఇంటర్ ప్రథమ సంవత్సరం కెమిస్ట్రీ పరీక్షను పరిపూర్ణం చేసింది. అక్కను కోల్పోయిన విషాదంలో కూడా మనోధైర్యంతో పరీక్షకు హాజరైన స్థితిని అక్కడున్న వారందరిని కలిసివేసింది. ఒకవైపు అక్క మరణం, ఇంకొక వైపు భవిష్యత్తు చర్మాంకం వీటిని తట్టుకొని పట్టుదలతో జీవిత పరీక్ష రాసిన ఆమె మనో సంకల్పానికి పలువురు అభినందనలు తెలిపారు. ఇలాంటి దుర్ఘటనలు జరగటం చాలా విచారమని ఆ భగవంతుడు వారి కుటుంబానికి మనశ్శాంతిని చేకూర్చాలని అక్కడ వారువేడుకున్నారు..

## మత్తు పదార్థాలకు బానిసలైతే భవిష్యత్తు అంధకారం : ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మర్చి12(మీడియా టుడే):**
ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కల్పించేందుకు లక్ష్మీదేవిపల్లి పోలీసులు, హైదరాబాద్ ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో చాతకొండ రోడ్డులోని ఎస్ఎస్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుమారు 700 మందికి పైగా విద్యార్థులు, స్థానికులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.ఎస్పీ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలైతే ఎవరి భవిష్యత్తైనా అంధకారంలో పడిపోతుందని హెచ్చరించారు. విద్యార్థులు చిన్న వయసు నుంచే లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించేందుకు కష్టపడి చదువుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల ప్రవర్తనపై నిత్యం గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు.జిల్లాలో గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గత ఏడాది నుంచి ఇప్పటి వరకు సుమారు 6500 కేజీల గంజాయిని అక్రమంగా తరలిస్తుండగా జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మత్తు పదార్థాల అక్రమ రవాణాలో పాల్గొనే నేరస్తులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయడంతో పాటు వారి ఆస్తులను కూడా జప్తు చేస్తున్నామని తెలిపారు.యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని, ప్రతి ఒక్కరూ మంచి విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై వీడియోలను ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పాల్గొన్న వారందరూ "డ్రగ్స్‌కు నో -- జీవితంకు యెస్" అంటూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,ఫారెస్ట్ డివిజనల్ అధికారి కోటేశ్వరరావు,ఎక్సయిజ్ అడిషనల్ ఎస్పీ కరంచంద్,మండల విద్యాధికారి కృష్ణయ్య,ఈగల్ టీం ఇన్స్పెక్టర్ రామ్ ప్రసాద్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,లక్ష్మిదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# గ్రామస్థాయిలో ప్రజా పాలనే రాష్ట్ర అభివృద్ధికి పునాది

**- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై అవగాహన సదస్సులో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 12, మీడియా టుడే.**
వరంగల్ జిల్లా గీసుగొండ మండలం ఉకల్ క్రాస్ సమీపంలోని ఎస్ఎస్ గార్డెన్స్‌లో నిర్వహించిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణపై గ్రామీణ, పట్టణ ప్రజాప్రతినిధుల అవగాహన సదస్సు కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారద మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజా పాలన బలపడితేనే రాష్ట్ర అభివృద్ధి వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుండి జూన్ 12 వరకు అమలు చేస్తున్న "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ముఖ్యంగా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు పాలనపై ప్రాథమిక అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, ప్రతి గ్రామపంచాయతీలో కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలను పాలనలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ పరిపాలన సాగితే సమస్యలను త్వరితగతిన పరిష్కరించవచ్చని తెలిపారు. గ్రామాల్లో స్వయం సమృద్ధి సాధిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయతీలకు లభిస్తున్న నిధులను సమర్థవంతంగా వినియోగించుకుని పారదర్శకంగా పాలన నిర్వహిస్తే ప్రజాప్రతినిధులకు మంచి పేరు వస్తుందని అన్నారు. గ్రామాభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అలాగే రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన స్థానిక సంస్థల బలోపేతం ద్వారా గ్రామపంచాయతీలకు మరింత ప్రాధాన్యం లభించిందని చెప్పారు. గ్రామ పాలనలో 29 ప్రధాన అంశాలపై దృష్టి సారించడం ద్వారా గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన గంగాదేవిపల్లి అభివృద్ధికి కూసం రాజమౌళి చేసిన కృషి ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించడం, పెండింగ్ సమస్యలను పరిష్కరించడం, పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, గ్రామాల్లో మౌలిక వసతులను అభివృద్ధి చేయడం ఈ 99 రోజుల కార్యక్రమం ప్రధాన లక్ష్యాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం ప్రతి నియోజకవర్గం, మండలం, గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధులు మరియు అధికారులు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ అవగాహన సదస్సులో గ్రామీణ మరియు పట్టణ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పనిచేస్తే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం అవుతుంది

**జిల్లా కలెక్టర్ మను చౌదరి**





**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: మార్చ్ 12**
ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించేలా అధికారుల సమన్వయంతో కొత్తగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, వార్డ్ మెంబెర్స్ కృషి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై నూతన మున్సిపల్ ఛైర్పర్సన్స్, కౌన్సిలర్లు, అధికారులకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఒక రోజు అవగాహాన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఫైజాన్ అహ్మద్, అదనపు కలెక్టర్ రెవిన్యూ విజయేందర్ రెడ్డి, డి ఆర్ ఓ చంద్రవతి, ట్రాఫిక్ ఏ సి పి వెంకట్ రెడ్డి, జిల్లా మార్కెంటింగ్ చైర్మన్ నిర్సింహయాదవ్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టిఎ కమీషన్ సభ్యులు జైపాల్ రెడ్డి లు హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 6 నుండి ప్రారంభమైనఈ కార్యక్రమం జూన్ 12 వరకురాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో 5 స్థాయి లలో గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా ఢ రాష్ట్ర స్థాయి కార్యక్రమాలలో 10 థీమ్స్ గురించి కలెక్టర్ వివరించారు. కీలకమైన ప్రజా సంక్షేమ పథకాల అమలు విషయంలో ఎంపిక, అర్హతలు పరిశీలించి అధికారులు క్లుప్తంగా వివరంగా వివరించాలని కలెక్టర్ సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 99 రోజులపాటు దిగ్విజయం చేసేందుకు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేస్తేనే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. 99 రోజులపాటు పది అంశాలతో నిర్వహిస్తున్న కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఏప్రిల్ 2న గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించి ఇందులో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజా ప్రతినిధులు కీలకంగా ఉండాల్సినందున వారికి సమగ్రంగా అవగాహన కల్పించేం దుకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఏమైనా సందేహాలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని అన్నారు. అనంతరం విద్యా, వైద్య, వ్యవసాయం, మహిళ యువత సంక్షేమం పర్యావరణం, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై తమ తమ శాఖల ద్వారా నిర్వహించే కార్యక్రముల పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. పోలీస్, రవాణ, ట్రాఫిక్, ఆర్టీసి శాఖల తరపున డ్రగ్స్ నియంత్రణ, రహదారి భద్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వ్యర్థ పదార్థాలను అడవులలో వేయ కుండా అడవులను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని, మొక్కలను విరివిగా నాటుతూ ప్రకృతిని కాపాడాలని అటవీ శాఖ అధికారులు తెలిపారు. 99 రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపుని చ్చారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై రూపొందించిన పాటలతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నూతనంగా ఎన్నికైన ఛైర్మన్లు, వార్డు మెంబర్లు, మున్సిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గోవాలో జరగనున్న జాతీయ సదస్సుకు మణుగూరు సీనియర్ జర్నలిస్ట్ చిర్రా శ్రీనివాస్ గౌడ



**మణుగూరు,మార్చి12(మీడియా టుడే):** సీనియర్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ మండలి సమావేశాలు మార్చి 14, 15 తేదీల్లో గోవాలో నిర్వహించబడనున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న సీనియర్ జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలు, సంక్షేమ అంశాలపై చర్చించేందుకు ఈ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశాలను గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ప్రారంభించనున్నారు. మార్చి 14న సాయంత్రం 5 గంటలకు గోవా సైన్స్ సెంటర్‌లో జరిగే ప్రారంభ సమావేశానికి కేంద్ర విద్యుత్, పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్, సమాచార ప్రచారశాఖ డైరెక్టర్ దీపక్ బాందేకర్ హాజరవుతారు. ప్రారంభోత్సవం అనంతరం "భారతదేశంలో సీనియర్ జర్నలిస్టులకు సామాజిక భద్రత" అనే అంశంపై సదస్సు నిర్వహించబడుతుంది. ఇందులో దేశంలోని వివిధ రాష్ట్రాల సీనియర్ జర్నలిస్టులు పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించనున్నారు. మార్చి 15న మహారాజా అగ్రసేన్ భవన్‌లో జాతీయ మండలి సమావేశం జరుగుతుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలకు దేశంలోని పలు రాష్ట్రాల నుంచి సుమారు 70 మంది జాతీయ మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు హాజరుకానున్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి సీనియర్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, కార్యవర్గ సభ్యులు ఎన్. శ్రీనివాసరెడ్డి, మండలి సభ్యులు వల్లాల జగన్, ఎన్. సారంగపాణి, ఎం.డి. రఫీతో పాటు ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జాతీయ మండలి సభ్యులు మణుగూరుకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ చిర్రా శ్రీనివాస్ గౌడ్ పాల్గొననున్నారు.

## ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ మాసం శుభాకాంక్షలు

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**-ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతం వరంగల్ క్రాస్ రోడ్డులోని మస్జిద్ ఏ ఉమర్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ పార్టీలో పాల్గొన్న మంత్రి పొంగులేటి.**




**మీడియా టుడే ఏదులాపురం:** ముస్లిం మైనార్టీ సోదరులకు రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతం వరంగల్ క్రాస్ రోడ్డులోని మస్జిద్ ఏ ఉమర్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ పార్టీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ముస్లీం సోదరులు రోజా ఉంటూ ప్రార్థిస్తూ అందరూ చల్లగా ఉండాలని కోరుకుంటారని తెలిపారు. రంజాన్ పండుగ అద్భుతంగా జరుపుకునే ముస్లిం సోదరులకు ముందస్తుగా మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదలకు అందిస్తున్నదని, వీటిని ముస్లిం సోదరులకు అందే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ముస్లిం మైనార్టీ సోదరులకు పూర్తి రక్షణ ఇస్తూ అభివృద్ధి సంక్షేమం తగ్గకుండా చర్యలు తీసుకుంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా భగవంతుడు ప్రతి ఒక్కరికి మంచి ఆరోగ్యం, చల్లగా చూడాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, ఎదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ముస్లిం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## కోనరావుపేట మండలంలో నల్లాల దొంగతనాల గుట్టురట్టు

**ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి - 50 వీధి నల్లాలు మాయం**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే : మార్చి 12** కోనరావుపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో గత కొంతకాలంగా వరుసగా వీధి నల్లాల దొంగతనాల కేసును పోలీసులు ఛేదించారు. మండలంలోని మర్థనపేట, ధర్మారం, కొలనూర్, సుద్దాల, నాగారం గ్రామాలలో సుమారు 50 వీధి నల్లాలను దొంగిలించిన నిందితుడు గుర్రం వినయ్ తండ్రి: శ్రీనివాస్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. సిరిసిల్ల అంబికానగర్ నివాసి అయిన వినయ్‌ను కోనరావుపేట గ్రామ శివారులో పట్టుకున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. నిందితుడి వద్ద నుండి దొంగతనానికి ఉపయోగించిన టీవీఎస్ ఎక్స్ఎల్ (టీ ఎస్ 23 జీ 2066) వాహనాన్ని స్వాధీనం చేసుకుని, అతన్ని రిమాండ్‌కు తరలించారు. ఈ దొంగతనాల్లో ఇతనితో పాటు పాల్గొన్న మరో నిందితుడు గంట మల్లేశం ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలిస్తున్నామని ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు

# పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా రాష్ట్రప్రభుత్వచర్యలు

**అర్హులైనపేదలందరికీదశల వారీగాఇందిరమ్మఇల్లుమంజూరు - మంత్రి పొంగులేటి**



**నేలకొండపల్లి,మార్చి12 మీడియా టుడే**

పేదలు ఆత్మ గౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా పాలేరు గ్రామంలో మంత్రి వర్యులు పర్యటించి 5 కోట్లతో పాలేరు సరస్సు వద్ద చేపట్టనున్న పర్యాటక సౌకర్యాల అభివృద్ధి పనులకు, మల్లాయి గూడెం గ్రామంలో మల్లాయిగూడెం నుండి ఆంజనేయస్వామి దేవాలయం వరకు కోటి 35 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గట్టుసింగారం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న విద్యుత్ నియంత్రికల మరమ్మతుల కేంద్రం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ. పాలేరు లేక్ ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, ప్రజలు, పర్యాటకులు ఆహ్లాదంగా గడిపే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. లేక్ దగ్గర చేపట్టే పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్లాన్ పరిశీలించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. రాబోయే వర్షాకాలం నాటికి మల్లాయి గూడెం గ్రామంలో కోటి 35 లక్షలతో చేపట్టిన బిటి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. గ్రామాలకు గత నెలన్నర రోజులలో నిధులు విడుదలయ్యాయని, మార్చి 31 లోపు మరిన్ని నిధులు వచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. గ్రామాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేస్తున్న నిధులు అభివృద్ధి పనులకు వినియోగించుకోవాలని అన్నారు. మల్లాయిగూడెం గ్రామ పరిధిలో దాదాపు 13 కోట్ల రూపాయలతో ఇప్పటి వరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. పేదలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ, సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లను తప్పనిసరిగా మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఆడ బిడ్డలు ఎంత దూరం ప్రయాణం చేసిన ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించామని, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని తెలిపారు. గట్టుసింగారం గ్రామంలో పట్టాలు లేకుండా నిరుపేదలు ఎవరైనా ఉంటే క్షేత్ర స్థాయిలో విచారణ చేసి పట్టాలు అందించాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో త్రాగు నీటి ఇబ్బందులు రాకుండా బోరు మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేస్తుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి మల్లాయిగూడెం నుంచి ఆంజనేయస్వామి టెంపుల్ వరకు కోటి 35 లక్షల రూపాయలతో చేపట్టిన బీ.టి రోడ్డు నిర్మాణ పనులకు నేడు మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని, రాబోయే వానాకాలం కంటే ముందే ఈ పనులు పూర్తిచేసి ప్రజలకు రోడ్డును అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్, పాలక వర్గానికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలుపుతూ రాబోయే ఐదు సంవత్సరాలు బాగా పనిచేసి ప్రజలలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. అనంతరం గట్టు సింగారం వద్ద ఆసుపత్రి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రవి కుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**కోదాడ లో షాదీ ఖానా కు 3 కోట్లు, ఈద్గా కు 2 కోట్లు మంజూరు**

**ముస్లిం లు చదువు కొని అభివృద్ధి చెందాలి- ముస్లిం యువత కు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం.**

**డీలర్ లు కృత్రిమ గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు - రేపు గ్యాస్ సమస్య పై చీఫ్ సెక్రటరీ, గ్యాస్ కంపెనీ యజమానులతో సమావేశం**

**ముస్లిం సోదరులకు ముందస్తు గా ఈద్ ముబారక్ .... మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి**

**జబ్బార్ సామాజిక సేవ అభినందనీయం - ఉర్దూలో ఆకట్టుకున్న మంత్రి, ఎమ్మెల్యే ల ప్రసంగం**



**కోదాడ, మార్చి 12 (మీడియా టుడే)-:**

ముస్లిం ల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురు వారం కోదాడ పట్టణం లో మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు జబ్బార్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ను ఆయన స్థానిక ఎమ్మెల్యే పద్మావతి తో కలిసి ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లౌకిక ప్రభుత్వం అన్నారు. కోదాడ లో ముస్లిం ల సంక్షేమానికి తాను తన సతీమణి ఎమ్మెల్యే పద్మావతి అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. ముస్లిం ల షాది ఖానా కు 3 కోట్లు, ఈద్గా కు 2 కోట్లు మంజూరు చేశామని త్వరలో పనులు ప్రారంభం అవుతాయన్నారు. ముస్లిం లు చదువు కొని అభివృద్ధి చెందాలన్నారు. ముస్లిం యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. జబ్బార్ తనకు మంచి మిత్రుడని, జబ్బార్ పేదలకు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను అభినందించారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ ఈద్ ముబారక్ తెలిపారు. కాగా రాష్ట్రం లో ఏర్పడ్డ గ్యాస్ కొరత పై విలేఖరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ డీలర్ లు కృత్రిమ గ్యాస్ కొరత సృష్టిస్తే కట్టిన చర్యలు తీసుకుంటామన్నారు. రేపు హైదరాబాద్ లో ఈ సమస్య పై చీఫ్ సెక్రటరీ తో , గ్యాస్ కంపెనీ యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి గ్యాస్ కొరత లేకుండా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, మాజీ సర్పంచ్లు ఎర్నేని బాబు,పారా సీతయ్య, అల్తాఫ్ హుస్సేన్,చింతల పాటి శ్రీనివాస్, ఈదుల కృష్ణయ్య, బాగ్దాద్, బాజన్, కౌన్సిలర్ లు షాబుద్దిన్,షఫీ, మైనార్టీ నాయకులు యజాజ్,మహిమూద్, జానీ, షమ్మీ,అలీ భాయ్, ఆర్డీఓ సూర్య నారాయణ, తహసీల్దార్ వాజిద్ అలీ, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సిఐ శంకర్ నాయక్, కమిషనర్ రమాదేవి, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు ఉన్నారు.

## ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం కేటాయించాలని వినతి




**రాయికల్-మీడియా టుడే-మార్చి 12:**

రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, కమిషనర్ కీర్తి నాగరాజులకు ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం కేటాయించాలని ప్రెస్ క్లబ్ జేఏసీ ఆద్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ మాట్లాడుతూ ప్రజలకు, రాజకీయ నాయకులకు, ప్రభుత్వానికి అధికారులకు సామాజిక సేవ సంస్థలు, విద్యార్థి, యువజన, కుల తదితర సంఘాల భావ వ్యక్తీకరణ కోసం, సమస్యల పరిష్కారానికి అందరికి అందుబాటులో పాత్రికేయుల సేవలు అత్యవసరంగా మారాయి. ఇట్టి ప్రజా సౌకర్యాలన్నింటిని దృష్టిలో పెట్టుకుని రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ పరిధిలో ఉన్న ఖాళీ స్థలంలో దాదాపు మూడు గుంటలకు తగ్గకుండా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కొరకు భూమి కేటాయించవలసిందిగా పురపాలక సంఘం తరుపున తీర్మానం చేసి సంబంధిత శాఖల అధికారులకు పంపించి అట్టి భూమిని కేటాయించాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ తురగ సౌజన్య, కమీషనర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య, కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్, గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్, ఉపాధ్యక్షులు యచామనేని కిరణ్ బాబు, మాజీ అధ్యక్షులు వాసరి రవి, సీనియర్ జర్నలిస్టులు ఎండి ముజఫర్, వాసం లింబద్రి గంగాధరి సురేష్, సభ్యులు ఇమ్మడి విజయ్ కుమార్, గట్టుపెల్లి నరేష్, ఎండి షాకీర్, గన్నవరం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్యామల ను కలిసిన మండల నాయకులు



**నేలకొండపల్లి మార్చ్ 12 మీడియా టుడే**

తెలంగాణ రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆరే శ్యామలను గురువారం ఖమ్మంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ సందర్భంగాజరిగినకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆరే శ్యామలను నేలకొండపల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిన ఉపేందర్. చిట్యాల సైదా బాబు.మేదరమెట్ల కాశి బ్రహ్మం. తిగుళ్ల నరేందర్. లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు అమలుకి సాధ్యం కాని హామీలు ఇవ్వడంతోపాటు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని. ఇప్పుడు రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు మోసాలను గుర్తించారని ఏ టైం లో ఎన్నికలు వచ్చినా వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని అందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీ వంతు సహకారం అందించి జగనన్న గెలుపుకు సహకరించాలని ఆమెని అభ్యర్థించారు. శ్యామల మాట్లాడుతూ జగనన్న గెలుపు కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఎదురుచూస్తుందని జగనన్న ప్రవేశపెట్టిన పథకాలను చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు జగనన్న ప్రభుత్వం వచ్చేంతవరకు నా వంతు కృషి నేను చేస్తానని వారికి ఆమె హామీ ఇచ్చారు ఆవిర్భావం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆరే శ్యామల గారు పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేలకొండపల్లి మండల నాయకులు బోయిన ఉపేందర్ చిట్యాల సైదా బాబు మేదరమెట్ల కాశీబ్రహ్మం తిగుళ్ల నరేందర్

## ఉయ్యాల కొండయ్యకు ఘనంగా విప్లవ జోహార్లు అర్పించిన ఉపసర్పంచ్లు

మీడియా టుడే ప్రతినిధి కృష్ణ మార్చి 12
కోదాడ (మునగాల)



మునగాల మండలం నరసింహులగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ ఉయ్యాల కొండయ్య భౌతిక గాయం పై పూలమలేసి విప్లవ జోహార్ అర్పించిన ఉప సర్పంచ్లు నర్సిల్లగూడెం ఉపసర్పంచ్ మొగిలిచర్ల సీతారాములు. రేపాల ఉప సర్పంచ్ తుమ్మ సతీష్. మాధవరం ఉప సర్పంచ్ అరె శేఖర్ రెడ్డి. ఉయ్యాల కొండయ్య, భౌతిక గాయం పై పూలమలవేసి విప్లవ జోహార్లు శ్రద్ధాంజలి ఘటించారు, తనంతరం వారి కుమారుడు ఉయ్యాల నరసయ్యను ఓదార్చారు వారి కుటుంబానికి ప్రగఢ సంతాపన తెలియజేశారు, పలువురు రాజకీయ నాయకులు మాట్లాడుతూ సిపిఎం పార్టీకి కొండయ్య చాలా సేవలు చేశాడని ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తూ ఎప్పుడు ప్రజల మధ్యనే ఉండే వ్యక్తి అని పలువురు నాయకులు కొనియాడారు.

## దాచారం పాఠశాల 10 వ. తరగతి విద్యార్థులకు ప్యాడ్లు,స్కేల్ పెన్నుల పంపిణీ

### వి బి అర్ ఫౌశీడేషన్

రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్.
మీడియా టుడే : మార్చి 12 :





ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామంలో వి బి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వాడే భాస్కర్ రెడ్డి దాచారం పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేల్ పంపిణీ చేశారు. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసి అందరు ఉత్తీర్ణులై ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు గ్రామానికి పేరు తేవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు ల్యాబ్,లైబ్రరీ గదులు శిథిలావస్థలో ఉన్నవని అతని దృష్టికి తెలియజేయగా ఒక నెల రోజులలో వాటిని మరమ్మతు చేసి ఉపయోగాల్లోకి తీసుకు వస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి , గ్రామ సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు , ఉప సర్పంచ్ అనిత విక్రం , వాడే దేవరెడ్డి,వార్డ్ మెంబర్లు వివిధ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రావెళ్ళ కృష్ణారావు మాలతి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు

**మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు ఆశీస్సులు**

**దంపతులకు పలువురు నాయకులు, మిత్రుల శుభాకాంక్షలు**



**కోదాడ, మార్చి 02 (మీడియా టుడే)–:**
కోదాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెళ్ళ కృష్ణారావు, మాలతి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు గోపి రెడ్డి నగర్ లోని రావెళ్ల కృష్ణా రావు నివాసం లో గురువారం ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా దంపతులు కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు మాట్లాడుతూ రావెళ్ళ కృష్ణారావు, మాలతి దంపతులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. వారి కుటుంబ జీవితం ఆనందంగా కొనసాగాలని ఆశీర్వదించారు. కాగా ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, మిత్రులు, బంధువులు ,దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## శాశ్వత అన్నదాన కార్యక్రమానికి చేయూత

రాయికల్–మీడియా టుడే–మార్చి 12:



రాయికల్ పట్టణానికి చెందిన గాజంగి రాజేశం–మమతలు వారి పెండ్లిరోజు సందర్భంగా గురువారం మండలంలోని ఇటిక్యాల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శాశ్వత అన్నదాన కార్యక్రమానికి 25వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం దంపతులను కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, నాయకులు కాటిపిల్లి గంగారెడ్డి, కనపర్తి శ్రీనివాస్, డాక్టర్ రఘునాథ్, ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ల అక్రమ మళ్లింపుపై కఠిన చర్యలు

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల అక్రమ వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి హెచ్చరించారు. గురువారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్లను ఏ వ్యక్తి అయినా సరే అక్రమంగా నిల్వ చేయడం పూర్తిగా నిషేధించామన్నారు.హోటళ్ళు, రెస్టారెంట్లలో డొమెస్టిక్ సిలిండర్లను వినియోగించడం చట్టవిరుద్ధమని తెలిపారు. వాణిజ్య అవసరాలకు కేవలం కమర్షియల్ సిలిండర్లు మాత్రమే వాడాలని అదనపు కలెక్టర్ అన్నారు. డొమెస్టిక్ సిలిండర్లను అక్రమంగా మళ్ళించిన వారిపై ఇసి యాక్ట్ 1955, సెక్షన్ 6ఏ కింద కేసులు నమోదు చేయడంతో పాటు తీవ్రమైన క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని అన్నారు. సివిల్ సప్లయిస్ అధికారులు నిరంతరం దాడులు నిర్వహించాలన్నారు.నియమాలు ఉల్లంఘించిన వారి లైసెన్సులు రద్దు చేయలన్నారు. ఎల్పీజీ సబ్సిడీ లబ్ధిదారులందరూ వెంటనే ఇ–కేవైసి పూర్తి చేసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది అడిగినప్పుడు లబ్ధిదారులు తప్పనిసరిగా ఓటిపి అందించి సహకరించాలన్నారు.ఓటిపి ఇవ్వకపోతే, సబ్సిడీ నిలిపివేయబడే అవకాశం ఉందని తెలిపారు. ఇ–కేవైసి చేయించుకోకపోతే భవిష్యత్తులో గ్యాస్ సిలిండర్ సరఫరా నిలిపివేయబడుతుందని అన్నారు. లబ్ధిదారులు అత్యంత త్వరగా సమీప గ్యాస్ ఏజెన్సీని సంప్రదించి ఇ–కేవైసి పూర్తి చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.డొమెస్టిక్ సిలిండర్ల అక్రమ వినియోగం గురించి సమాచారం ఉన్న వారు వెంటనే సివిల్ సప్లయిస్ విభాగానికి లేదా సమీప పోలీస్ స్టేషన్కు తెలియజేయాలని అదనపు కలెక్టర్ కోరారు. సర్కారు సబ్సిడీపై అందించే డొమెస్టిక్ సిలిండర్లు కేవలం సాధారణ గృహ వినియోగదారుల కోసం మాత్రమే అని, వాటిని వాణిజ్య అవసరాలకు దుర్వినియోగం చేయడం ప్రభుత్వానికి, సామాన్య ప్రజలకు తీవ్రమైన నష్టం కలిగిస్తుందని ఆదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిఓ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా



**వలిగొండ మార్చి 12 మీడియా టుడే**
మే 1 నాటికి ధర్మారెడ్డి పల్లి కాలువ పనులను పూర్తి చేసి సాగునీరు అందించాలని కాల్వ మరమ్మత్తు పనుల నిర్మాణంలో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఇరిగేషన్ శాఖ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గోకారం, సంగెం,వర్కట్పల్లి,జాలు కాలువ, జై కేసారం, గ్రామాలకు చెందిన సిపిఎం నాయకులు రైతులు చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ధర్నా అనంతరం అందుబాటులో ఉన్న డివిజన్ పరిపాలన అధికారి కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు మాట్లాడుతూ ధర్మారెడ్డి పల్లి కాలువ మరమ్మత్తుల కోసం ధర్మారెడ్డి పల్లి తత్వ నుండి గోకారం రామసముద్రం చెరువు వరకు సుమారు 17 కిలోమీటర్ల మేరకు ప్రభుత్వం నిధులను విడుదల చేస్తూ కాంట్రాక్టర్ కు పనులు అప్పగించిందని కానీ నవంబర్ 22వ తారీకు రోజు ప్రారంభమైన మరమ్మత్తు పనులు ఐదు నెలలు గడుస్తున్న నేటికీ 20% పనులు కూడా పూర్తి కాలేదని ప్రధానంగా ధర్మారెడ్డి పల్లి కత్వ వద్ద ఏర్పాటు చేయాల్సిన గోడ నిర్మాణం మరియు తలుపుల కు సంబంధించిన పనులు కనీస ప్రారంభానికి నోచుకోలేదన్నారు దీనివల్ల వలిగొండ రామన్నపేట మండలాల పరిధిలోని 8 గ్రామాలకు చెందిన సుమారు 20వేల ఎకరాల ఆయకట్టు 40 కోట్ల వరకు ఇప్పటికే రైతులకు నష్టం జరిగిందని కాంట్రాక్టర్ మరియు అధికారుల నిర్లక్ష్యం వల్ల నత్త నడకన కొనసాగుతున్న కాల్వ పనులు మరో పంట రైతులకు నష్టం చేసే విధంగా ఉందన్నారు ప్రభుత్వం అధికారులు స్థానిక భువనగిరి ఎమ్మెల్యే లు వెంటనే స్పందించి త్వరతిగతిన పనులు పూర్తి చేసేందుకు మే 1 నాటికి సాగునీటి అందించేందుకు తక్షణ చర్యలు చేపడుతూనే పనుల పర్యవేక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలను రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాగిరు క్రిష్టయ్య,మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, సిపిఎం మండల కమిటీ సభ్యులు భీమనబోయిన జంగయ్య, పొట్ట శ్రీనివాస్,నాయకులు నారి రామస్వామి, కొండూరు సత్తయ్య,ఏనుగు ప్రభాకర్ రెడ్డి,నారి జంగయ్య,రాపోతు వెంకులు,రోండి మల్లేశం,ఇంద్రారెడ్డి, నారి వెంకటేష్,దేశపాక రవి,రాపోతు నవీన్,బండమీది సుందరయ్య,నల్లగంటి శంకరయ్య,నకరికంటి మహేందర్, దుబ్బ నరసింహ,గుండు ముత్తయ్య ,సిర్పంగి ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు

# 14 నుండి పదో తరగతి పరీక్షలు

### పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి - మండల విద్యాధికారి సలీం షరీఫ్




**కోదాడ, మార్చి 12 (మీడియా టుడే)–:**
కోదాడ పట్టణంలో ఈనెల 14 నుండి నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాధికారి సలీం షరీఫ్ తెలిపారు. విద్యార్థులు ఎవరు ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని పేర్కొన్నారు. కోదాడ పట్టణంలో 11 పరీక్ష కేంద్రాల్లో లోటుపాట్లు తలెత్తకుండా, కట్టదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు .ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లను అనుమతించడం లేదని, పరీక్ష కేంద్రానికి సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించామన్నారు. పట్టణంలో 1485 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. 130 మంది సిబ్బంది తో, 11 సెంటర్లలో 22 మంది చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు విధులు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి సెంటర్ కి పోలీస్ బందోబస్తు ఉంటుందని, పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముఖ్యంగా తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు, అవసరమైన ఫర్నిచర్తో పాటు వైద్య సేవలను అందుబాటులో ఉంచుతున్నాం అన్నారు.

**విద్యార్థులు ఆందోళనకు గురి కావద్దు**

విద్యార్థులు పరీక్షల ఒత్తిడికి గురై ఆందోళన చెందవద్దని ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాల న్నారు. తల్లిదండ్రులు ప్రశాంత వాతావరణం కల్పించాలని ఒక గంట ముందు విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఐదు నిమిషాలు ఆలస్యమైనా పరీక్షకు అనుమతిస్తారని ఆయన పేర్కొన్నారు. ప్రశ్నపత్రాలను సీసీ కెమెరాల ఎదుటే తెరిచేలా ఏర్పాటు చేశామని ప్రతి పరీక్ష కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఆయన తెలిపారు.ప్రధానోపాధ్యాయులకు ముఖ్య గమనికకోదాడ హై స్కూల్ భవాని నగర్ అడ్రస్ కోదాడ హై స్కూల్ (ఖుూ) అశోక్ నగర్, విజయవాడ రోడ్డులో ఉంటుందని, ఆక్స్ఫర్డ్ హై స్కూల్ హుజూర్ నగర్ రోడ్డు లోని భారతి విద్యా మందిర్ పక్కన కలదని, ఎస్ వి హై స్కూల్ భవాని నగర్ నందు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురు సందులో ఎస్వీ కాలేజ్ దగ్గర కలదని పదవ తరగతి విద్యార్థులకు ముందస్తుగా తెలియజేయాలని తెలిపారు.

# ఘన నివాళి



**వలిగొండ మార్చి 12 మీడియా టుడే** మండల పరిధిలోని మొగిలి పాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు యాస అంజిరెడ్డి మాతృమూర్తి సత్యరాములమ్మ పరమపదించడం జరిగింది ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం అంతిమయాత్రలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి,ఆర్టీఏ జిల్లా అధికారి యాస సురేందర్ రెడ్డి,ఎన్నారై నరేంద్ర రెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు మామిడి సత్తిరెడ్డి,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,నరోత్తం రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య, మల్లయ్య,నిషాకర్ రెడ్డి, బజరంగ్ యూత్ సభ్యులు, కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబం ఆడబిడ్డకు టేకు మంచాలు అందజేసిన బెంద్రం తిరుపతి రెడ్డి

రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్.
మీడియా టుడే : మార్చి 12



ఇల్లంతకుంట మండల అనంతారం గ్రామంలో నిరుపేద కుటుంబం ఆడబిడ్డ వివాహనికి 10000 వేల రూపాయల విలువ గల టేక్ మంచాలను అందజెసిన బెంద్రం .తిరుపతిరెడ్డి ఇల్లంతకుంట మండలంలో అనంతారం శ్రీ।। శే । పెండ్యాల. రాజయ్య ముదిరాజ్ – రాజవ్వ ల పుత్రిక పావనీ ( అనుషా) – భాస్కర్ ముదిరాజ్ గార్ల వివాహనికి టేక్ మంచాలు 10000 పది వేల రూపాయల వస్తువులను బి టీ ఆర్ ఫౌండేష న్ , ద్వారా సహాయం అందజేసిన బెంద్రం.తిరుపతిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ.. ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహలకి ఎల్లపుడు కళ్యాణ కానుకలు, సహాయాలు అందిస్తూనేవుం టామన్నారు .గ్రామాలలోని యువకులు, సేవా ప్రతినిధులు సమాచారం ఆందించల న్నారు. ఈ సహాయ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవా ప్రతినిధులు నాయకులు బొల్లారం .ప్రసన్న కుమార్ , చిట్టి.సితారాంరెడ్డి, అక్కెం. నాగరాజ్ , చొప్పరి. తిరుపతి , చొప్పరీ. అశోక్ , నవీన్ .విజయ్ , శ్రీనివాసు, తదితరులు నూతన వధువును ఆశీర్వదించారు

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**రాయికల్-మీడియా టుడే-మార్చి 12:**
పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, కమిషనర్ కీర్తి నాగరాజు అన్నారు. రాయికల్ పట్టణంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. బస్టాండ్ నుండి మార్కెట్ వరకు చీపుర్లతో రోడ్డును శుభ్రపరచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉంటామని.... మన ఇల్లు, వీధులు, పాఠశాలలు, కార్యాలయాలు శుభ్రంగా ఉంటే వ్యాధులు దూరంగా ఉంటాయని అన్నారు. అనంతరం 4వ వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తురగ సౌజన్య, కౌన్సిలర్ కూనరపు మానస, నాయకులు తురగ శ్రీధర్, కునారపు భూమేష్, మెప్మా ఆర్పీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మానవత్వం పరిమళించిన వేళ

## 35 ఏళ్ల తర్వాత 'పోచయ్య'కు విముక్తి!

**పిచ్చివాడైనా మనవాడేనంటూ అక్కున చేర్చుకున్న జాబితాపూర్ గ్రామస్తులు.**



**?జగిత్యాల రూరల్:** ఈ ఉరుకుల పరుగుల జీవితంలో పక్కవాడు ఏమైపో యినా పట్టించుకోని రోజులివి. కానీ, జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామస్తులు మాత్రం తాము అందరికంటే భిన్నమని నిరూపించుకున్నారు. మురికి పట్టిన శరీరంతో, పెరిగిన జుట్టుతో దశాబ్దాలుగా తిరుగుతున్న ఓ వ్యక్తికి స్నానం చేయించి, క్షౌరం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

**గతాన్ని మరిచిన వృద్ధుడికి ఆత్మీయ స్పర్శ**

?గ్రామానికి చెందిన మాదాసు పోచయ్య గత 35 సంవత్సరాలుగా మానసిక స్థితి సరిగా లేక ధర్మారం, లక్ష్మీపూర్, జాబితాపూర్ గ్రామాల్లో తిరుగుతూ ఉండేవాడు. పిచ్చివాడిగా ముద్ర పడినా, ఎవరినీ ఇబ్బంది పెట్టకుండా తన మానాన తాను తిరుగుతుండే పోచయ్య దీన స్థితిని చూసి గ్రామస్తుల మనసు ద్రవించింది.ముందుకు వచ్చిన ముగ్గురు మిత్రులు?గ్రామానికి చెందిన మాదాసు సత్యనారాయణ, పన్నాల రఘు, సట్ట రాజశేఖర్ లు కలిసి పోచయ్యకు కొత్త జీవితాన్ని ఇవ్వాలని నిర్ణయించుకున్నారు.మురికిగా ఉన్న అతని తల వెంట్రుకలు, గడ్డాన్ని కత్తిరించి శుభ్రంగా సేవింగ్ చేశారు.?వేడి నీళ్లతో స్నానం చేయించి, కొత్త బట్టలు ధరింపజేశారు.అతనితో కాసేపు ముచ్చటించి ఆత్మీయతను పంచారు."పోచయ్య మా ఊరి వాడే.. రోజూ మా కళ్ల ముందే తిరుగుతుంటాడు. ఎవరికీ హాని చేయని వ్యక్తిని అలా చూడలేక మా వంతు బాధ్యతగా అతన్ని శుభ్రం చేశాం" అని ఆ యువకులు సగర్వంగా తెలిపారు.?తమ గ్రామానికి చెందిన వ్యక్తిపై ఈ యువకులు చూపిన ప్రేమను చూసి జాబితాపూర్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మానవత్వం ఇంకా బతికే ఉందని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

## యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి -ఎస్ ఐ




**వలిగొండ మార్చి 12 మీడియా టుడే**
మండల కేంద్రంలో భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ల 95 వ వర్ధంతి గోడపత్రికను ఆవిష్కరించిన ఎస్.ఐ యుగంధర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత డ్రగ్స్ బెట్టింగ్ లకు దూరంగా ఉండాలి సందర్భంగా యువత బెట్టింగ్లు,ఆన్లైన్ గేమ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని అన్నారు.యువత ఆన్లైన్ గేమ్స్ ఆడి డబ్బులు పోగొట్టుకోవడమే కాకుండా తమ విలువైన ప్రాణాలను క్షణికావేశంలో తీసుకుంటూ కుటుంబాలకు శోకాన్ని మిగిలిస్తున్నారన్నారు. బెట్టింగులకు పాల్పడవద్దని,ఆన్లైన్ గేమ్ కు దూరంగా ఉండాలని, తమ విలువైన జీవితాన్ని కాపాడుకోవాలన్నారు అదేవిధంగా మహనీయుల ఆలోచన విధానాన్ని ఆదర్శం తీసుకొని యువత సమాజానికి సేవా దృక్పథం వైపు నడుచుకోవాలని యువతకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, మారోజు నరసింహాచారి,గుండెగాని నాగరాజ్,సలిగంజి కృష్ణ కుమార్,మెట్టు లక్ష్మణ్ నారాయణ,నరేష్ మధు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థినిలు

**రాయికల్-మీడియా టుడే-మార్చి 12:**



రాయికల్ మండలం రామాజీపేట ఉన్నత పాఠశాల విద్యార్థినిలు కేంద్ర యువజన..క్రీడ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో అస్మిత, జిల్లా స్థాయి అండర్ 17 కబడ్డీ పోటీల్లో మొదటి స్థానం, షాట్ పుట్ విభాగంలో రెండో స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గజ్జేల నరేందర్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థినిలకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, జిల్లా విద్యాధికారి రాము, జిల్లా క్రీడల అధికారి రవికుమార్ లు బహుమతులు అందజేశారు. జిల్లా స్థాయిలో రాణించిన విద్యార్థినిలను ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు అభినందించారు.

# స్వర్ణ భారతి ట్రస్ట్ సేవలు అభినందనీయం

**నల్లబండగూడెంలో మెగా వైద్య శిబిరం.. 400 మందికి పరీక్షలు**



**కోదాడ, మార్చి 12 (మీడియా టుడే)-:**
పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ కృషి అభినందనీయమని సర్పంచ్ అలసకాని భవాని శరభేశ్వరరావు అన్నారు. గురువారం నల్లబండగూడెం గ్రామంలో చక్కా చన్నయ్య జ్ఞాపకార్థం ఐషు ప్రొడక్ట్స్ అధినేత చక్కా హరిబాబు సహకారంతో యశోద హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. శిబిరంలో దాదాపు 400 మందికి షుగర్, బీపీ, ఈసీజీ, 2డీ ఎకో మరియు థైరాయిడ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సామాజిక సేవలో స్వర్ణ భారతి ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.విశిష్ట అతిథిగా పైడిమర్రి సత్యబాబు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్, ఓరుగంటి కిట్టు,యధా సుధాకర్,ట్రస్ట్ సభ్యులు హైమావతి, శ్రీనివాసరావు, కొత్తూరి శ్రీనివాసరావు,అనిల్ గ్రామ పెద్దలు వైస్ సర్పంచ్ యరమల అరుణ, శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్ సుశీల బెంజిమన్,రంగారావు గారు,నల్లపాటి నరసింహారావు,సుధాకర్,ముంద్ర శివరామ కృష్ణ,మొదల రాజా,ఎదులాపు నరసింహారావు,ముంద్ర సీతయ్య,మాగంటి ముత్తయ్య,బోయిల రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రమాదకర మలుపుల వద్ద కుంభాకార అద్దం ఏర్పాటు

**రాయికల్-మీడియా టుడే-మార్చి 12:**
రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన కొక్కు రంజిత్ ప్రమాదకరమైన మూల మలుపుల వద్ద ప్రమాదాలను నివారించేందుకు ఏర్పాటు చేయు కుంభాకార ట్రాఫిక్ అద్దాన్ని గురువారం ప్రజాప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుంభాకార ట్రాఫిక్ అద్దాలు రోడ్డు భద్రతలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని...పాలికార్బోనేట్, యాక్రిలిక్ వంటి మన్నికైన పదార్థాలతో తయారు చేసిన ఈ అద్దాలు బ్లైండ్ మలుపులు, కూడళ్ల వద్ద డ్రైవర్లు ఎదురుగా వచ్చే వాహనాలు, పాదచారులు, ఇతర అడ్డంకులను ముందుగానే గుర్తించేందుకు సహాయపడతాయని దీంతో ప్రమాదాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, మర్రిపెల్లి శ్రీనివాస్, బోగ రాజు,



రొట్టె శ్రీధర్, నల్లపు అంజయ్య, సోమ అంజిరెడ్డి, కంటే నాగభూషణ్, రవి, భూయయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం పిల్లల భద్రత

**డ్రగ్స్‌కు అడ్డుకట్టపై అవగాహన సదస్సు**





**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్. మీడియా టుడే: మార్చి 12:**
తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి వర్యుల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఈగల్ (EAGLE) టీం డైరెక్టర్ శాందీప్ శ్యాండిల్య గారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న " పిల్లల భద్రత -- డ్రగ్స్‌కు అడ్డుకట్ట" కార్యక్రమంలో బాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.ఈ సందర్భంగా గురువారం రోజు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్ స్పె క్టర్ నటేష్ సిరిసిల్ల పట్టణ పరిధిలోని గీతానగర్ ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించి,డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలు,వాటి దుష్పరిణామాలు,అలాగే పిల్లల భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఇన్ స్పెక్టర్ నటేష్ మాట్లాడుతూ..దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన నేటితరం విద్యార్థులని,వారిని మాదకద్రవ్యాల మహమ్మారి నుండి కాపాడుకోవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యార్థి దశ నుంచే డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని,విద్యార్థులు తమ శక్తిని క్రీడలు, విద్య మరియు ఇతర నిర్మాణాత్మక కార్యక్రమాల వైపు మళ్లించుకోవాలని పిలుపునిచ్చారు డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన( EAGLE ) ఈగల్ టీం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఎక్కడైనా డ్రగ్స్ సరఫరా లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే భయపడకుండా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. డ్రగ్స్ వ్యాపారంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని,యువత భవిష్యత్తును కాపాడటమే పోలీస్ శాఖ మరియు ఈగల్ టీమ్‌ల ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మీడియా టుడే 'మురుగు' కథనానికి అదిరిపోయే స్పందన

**యుద్ధప్రతిపాదికన జాబితాపూర్‌లో పారిశుధ్య పనులు!**



**జగిత్యాల ప్రతినిధి మార్చి 12 మీడియా టుడే:**
గ్రామంలోని వీధుల్లో మురుగునీరు నిలిచి నరకప్రాయంగా మారిన పరిస్థితిపై ఈ నెల 3న ' మీడియా టుడే ' దినపత్రికలో ప్రచురితమైన "జాబితాపూర్‌లో నరకప్రాయం.. వీధుల్లో మురుగు సముద్రం" కథనం అధికారులను ఉలిక్కిపడేలా చేసింది. పత్రికా వార్తకు వెనువెంటనే స్పందించిన అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామంలో ప్రక్షాళన పనులు ప్రారంభించారు.

**సర్పంచ్ ప్రత్యేక చొరవ.. రంగంలోకి యంత్రాలు**

మురుగు సమస్య తీవ్రతను గుర్తించిన గ్రామ సర్పంచ్, వార్త ప్రచురితమైన వెంటనే స్వయంగా రంగంలోకి దిగారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో సర్పంచ్ పర్యవేక్షణలో జేసీబీలతో మురుగునీరు సాఫీగా వెళ్లేందుకు 'కచ్చారెన్' (కందకం) తవ్వకం పనులను పూర్తి చేయించారు.?మురుగు సమస్యపై పత్రికా కథనంతో కదిలిన యంత్రాంగం. అధికారులతో కలిసి పనులను పర్యవేక్షించిన సర్పంచ్. ఏళ్ల తరబడి వేధిస్తున్న సమస్యకు పరిష్కారం లభించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.లి?"గ్రామ ప్రజల ఆరోగ్యం, పారిశుధ్యం మా మొదటి ప్రాధాన్యత. మీడియా టుడే పత్రికలో వచ్చిన వార్తతో సమస్య తీవ్రతను అర్థం చేసుకుని వెంటనే కందకం తవ్వించాం. ఇకపై మురుగు నీరు నిలవకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటాం. నా ఊర్లో గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటానని తెలియజేశారు. గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ అధికారులు అందరూ కలిసి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలియజేశారు ప్రజలందరూ దయచేసి నాకు సహకరించాలని మీడియా ముఖంగా వెల్లడించారు సర్పంచి గారికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు లి-- ఫోన్ శెట్టి మహేష్ జాబితాపూర్ సర్పంచ్, జగిత్యాల రూరల్ జగిత్యాల డిస్ట్రిక్ట్ మీడియా టుడే సట్టా రాజశేఖర్ రిపోర్టర్



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

## కాంగ్రెస్ పార్టీ పాలనలో పలు అభివృద్ధి పనుల



( మీడియా టుడే గరిడేపల్లి)

వెల్దండ గ్రామ సర్పంచ్ చనగాని సాంబయ్య గౌడ్ అధ్యక్షతన నూతన సీసీ రోడ్ల నిర్మాణంలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కొబ్బరికాయలు కొట్టి నూతన సి సి రోడ్ల నిర్మాణం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మరియు వార్డ్ నెంబర్లు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో ఇంకా మరెన్నో నిర్మాణాలు చేపట్టి ఊరిని అభివృద్ధి పథంలో నడిపించాలని సర్పంచ్ చన్నగాని సాంబయ్య గౌడ్ ఎనలేని కృషి పట్టుదలతో ముందుకు సాగుతున్నారు.

## కల్మలచెరువు పిహెచ్‌సిలో మెగా హెల్త్ క్యాంప్




( మీడియా టుడే గరిడేపల్లి)

99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా కల్మలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్ క్యాంపును కల్మలచెరువు గ్రామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించగా ఇట్టి కార్యక్రమానికి , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జి . శ్రీనివాస్, వివిధ స్పెషలిస్ట్ డాక్టర్లు, పంచాయితీ కార్యదర్శి నారగాని మౌనిక ఏఎన్ఎం,లు , ఆశ వర్కర్లు, పీహెచ్ సి ఆఫీస్ స్టాఫ్ పాల్గొనగా ఇట్టి మెగా క్యాంపులో 200కు పైగా రోగులకు హెల్త్ చెకప్ చేసి మందులు అందించడం జరిగింది.

## ప్రభుత్వ వైద్య సేవలపై వివరించాలి

**కలెక్టర్ గరిమ అగ్రవాల్ - నేరెళ్ల పీహెచ్ సీ ఆకస్మిక తనిఖీ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే : మార్చి 12**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి ప్రభుత్వ వైద్య సేవలపై వివరించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్ల పీహెచ్ సీని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, రక్త పరీక్షలు చేసే ల్యాబ్, మందుల గది, ఇతర గదులు, ఆవరణ పరిశీలించారు. వ్యాక్సిన్లు, మందుల నిలువపై ఆరా తీశారు.రోజు ఆసుపత్రికి ఎందరు రోగులు వస్తున్నారని, ఎందరు గర్భిణులు వైద్య సేవలు పొందుతున్నారని ఆరా తీశారు. రోగులతో మాట్లాడారు. వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలుపాలని సూచించారు.ఇక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



( మీడియా టుడే గరిడేపల్లి )

ఈరోజు సూర్యాపేటలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై మన జిల్లా కలెక్టర్ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సదస్ కు గరిడెపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గుండు రామాంజి గౌడ్ కాచవరిగూడెం సర్పంచ్ కట్టవరి గూడెం సర్పంచ్ మంగాపురం సర్పంచ్ కీతవారి గూడెం సర్పంచ్ మల్కాపురం సర్పంచ్ పాల్గొన్నడం జరిగింది

# జగిత్యాల రాజకీయాల్లో కొత్త చర్చ

**జీవన్ రెడ్డి తదుపరి అడుగు ఎటు - కొత్త సంవత్సరం (ఉగాది) కి కొత్త నిర్ణయం**

**ఇప్పటికే రెండు పార్టీల అగ్ర నేతలు ఆహ్వానిస్తున్నట్టు సమాచారం**

**బి ఆర్ ఎస్ వైపు మొగ్గు చూపే అవకాశం**

**ఆయన తప్ప ఎ పార్టీలో కూడా ఎమ్మెల్యే సంజయ్ ని ఎదుర్కొనే బలమైన వారు లేరు**

**అనుచరులు కూడా ఆయన వెంటే ఉంటారా..?**

**లేదా కాంగ్రెస్ విధేయులం అంటూ పార్టీలోనే కొనసాగుతారా**



**జగిత్యాల మీడియా టుడే- మార్చ్ 12**

జగిత్యాల జిల్లాలో రాజకీయ వర్గాల్లో మళ్లీ ఒకసారి ఆసక్తికర చర్చ మొదలైంది. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జీవన్ రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో కొత్త సంవత్సరం ముందర కొత్త చర్చకు దారితీసాయి.... ఇటీవల జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడిన తీరు చూస్తే, భవిష్యత్తులో తన రాజకీయ ప్రయాణంపై ఒక కీలక నిర్ణయం తీసుకునే ఆలోచనలో ఉన్నట్టు చెప్పకనే చెప్పారు...మున్సిపల్ ఎన్నికల తర్వాత తాను కాంగ్రెస్ పార్టీ లో కొనసాగాలా...? లేదా అన్నది ఆలోచించాల్సిన సమయం వచ్చిందని ఆయన చెప్పిన మాటలు ఇప్పుడు అనేక ఊహాగానాలకు దారితీశాయి. ..గతంలో కూడా జీవన్ రెడ్డి పార్టీ మారతారని పలు మార్లు వార్తలు వచ్చినప్పటికీ అవి నిజం కాలేదు. అయితే ఈసారి ఆయన వ్యాఖ్యలు మాత్రం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో జీవన్ రెడ్డి తదుపరి అడుగు ఎటు అనే ప్రశ్న ఇప్పుడు జగిత్యాల రాజకీయాల్లో ప్రధాన చర్చగా మారింది. ఒకవేళ ఆయన కాంగ్రెస్ పార్టీని వీడితే బి ఆర్ ఎస్ ఎస్ లో చేరుతారా..? ఆయన అటువైపుగా ఎక్కువ మొగ్గుచూపే అవకాశం ఉంది ఎందుకంటే బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీగా మరియు లౌకిక పార్టీగా ప్రజల మన్ననలు అందుకుంది.. ఇది ఇలా ఉండగా నిజామాబాద్ ఎంపీ అయిన తన సన్నిహితుడు ధర్మపురి అరవింద్ తో కలిసి భారతీయ జనతా పార్టీ లో చేరుతారా? అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి.బీఆర్ఎస్ విషయానికి వస్తే ఇప్పటికే అక్కడ స్థానిక నాయకులు పోటీకి సిద్ధమవుతున్నారు. అలాంటి పరిస్థితిలో జీవన్ రెడ్డి ఆ పార్టీలో చేరితే మ్మెల్యేగా పోటీ చేస్తారా...? లేదా పార్టీలో ఇప్పటికే కొనసాగుతున్న వారికి పార్టీ టికెట్ ఇస్తే వారిని గెలిపించి తన సత్తా చూపిస్తారా ..?భవిష్యత్తులో ఎమ్మెల్సీ లేదా ఇతర గౌరవప్రదమైన పదవులు తీసుకుని పార్టీ అధికారంలోకి వస్తే మంత్రి అయ్యే అవకాశం కూడా లేకపోలేదు...ఇక బీజేపీలో కూడా పరిస్థితి ఆసక్తికరంగానే ఉంది. జగిత్యాల నియోజకవర్గంలో ఇప్పటికే పార్టీ కార్యకలాపాలు వేగంగా సాగుతున్నాయి. అయినప్పటికీ జీవన్ రెడ్డి వంటి అనుభవజ్ఞుడైన నాయకుడు ఆ పార్టీలో చేరితే స్థానికంగా పార్టీకి మరింత బలం చేకూరుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు... కానీ ఆయన బిజెపిలోకి వెళ్లే అవకాశాలు చాలా వరకు తక్కువే...!ప్రస్తుతం జగిత్యాల రాజకీయాల్లో బలమైన నేత అయినా సిట్టింగ్ ఎమ్మెల్యే డా,సంజయ్ కుమార్ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల్లో తన పట్టు నిలబెట్టుకున్నారు. అయితే ఆయన రాజకీయ మార్పుల వల్ల నియోజకవర్గంలో సమీకరణాలు మారుతున్నాయి. అందువల్ల ఆయనకు గట్టి పోటీ ఇవ్వాలంటే జీవన్ రెడ్డి మద్దతు కీలకమని పలువురు అభిప్రాయపడుత న్నారు. ఇదిలా ఉంటే 2019 లోక్‌సభ ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసిన కల్వకుంట్ల కవిత ఓటమిలో కూడా జీవన్ రెడ్డి ప్రభావం ఉందనే చర్చ అప్పట్లో బలంగా వినిపించింది. అందుకే ఇప్పుడు ఆయన ఎటు వెళ్లినా ఆ పార్టీకి రాజకీయంగా అదనపు బలం వచ్చే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.ఇప్పటికే రెండు ప్రధాన పార్టీలు కూడా జీవన్ రెడ్డితో సంప్రదింపులు జరుపుతున్నాయనే ప్రచారం సాగుతోంది. ఎమ్మెల్యే టికెట్ కాకపోయినా గౌరవప్రదమైన పదవి ఇస్తామని ఆ దిశగా చర్చలు జరుగుతున్నాయని రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.అయితే జీవన్ రెడ్డి చివరకు ఏ నిర్ణయం తీసుకుంటారు? ఆయన రాజకీయ భవిష్యత్ ఎటు మలుపు తిరుగుతుంది? అన్నది తెలుసుకోవాలంటే ఇంకా కొంత కాలం వేచి చూడాల్సిందే. కానీ ఒక విషయం మాత్రం స్పష్టం... జగిత్యాల రాజకీయాల్లో ఆయన అడుగు ఎటు పడినా అది పెద్ద రాజకీయ ప్రభావం చూపే అవకాశమే ఎక్కువ.

# ఓంకార్ శతజయంతి వేడుకలను విజయవంతం చేయాలి

**గీసుకొండ మండలం మచ్చాపురంలో వాల్ పోస్టర్ల విడుదల**




**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 12,మీడియా టుడే .**

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మాజీ శాసనసభ్యుడు, ఎంసిపిఐ (యు) వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారి శతజయంతి వార్షికోత్సవాలు 2025 మే 12 నుంచి 2026 మే 12 వరకు సంవత్సరం పాటు నిర్వహిస్తున్న సందర్భంగా వివిధ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.ఈ నేపథ్యంలో "చట్టసభలో ఓంకార్ పాత్ర" అనే అంశంపై మార్చి 17న హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో నిర్వహించనున్న శతజయంతి సభను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఈరోజు గీసుకొండ మండలం మచ్చాపురం గ్రామంలో అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ స్థూపం వద్ద విడుదల చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంసిపిఐ (యు) కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ గోనె కుమార్ స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓంకార్ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన నాయకుడని, చట్టసభల్లో ఆయన పోషించిన పాత్ర చరిత్రాత్మకమని పేర్కొన్నారు. ఆయన జీవితాన్ని భావి తరాలు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.మార్చి 17న హైదరాబాద్‌లో జరగనున్న శతజయంతి సభకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి గూడ సురేష్, డివిజన్ కమిటీ సభ్యులు జిట్టిరాజు సోమిరెడ్డి, రవి, వెంకటేష్, ఆదినారాయణ, గీసుకొండ గ్రామ పార్టీ అధ్యక్షుడు పులిచేరు సుధాకర్, పెండాల మల్లయ్య, ఖాళీలు, రంజిత్, సతీష్, రవి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుపై సర్పంచ్ ధనసరి సురేష్ శ్రద్ధ

**దబిర్‌పేట పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ**

**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 12,మీడియా టుడే..**

వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం దబిర్‌పేట గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు త్వరలో జరగనున్న ఫైనల్ పరీక్షలను దృష్టిలో పెట్టుకుని గ్రామ సర్పంచ్ ధనసరి సురేష్ విద్యార్థులకు అవసరమైన పెన్నులు, పెన్సిల్స్ పరీక్షలకు అవసరమైన ఇతర స్టేషనరీ సామగ్రిని అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ధనసరి సురేష్ మాట్లాడుతూ, పదో తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితంలో ముఖ్యమైన మలుపు అని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు మంచి ఫలితాలతో ఉత్తీర్ణులై తమ గ్రామం పేరు నిలబెట్టాలని కోరారు. చదువులో ఎలాంటి ఇబ్బందులు వచ్చినా లేదా అవసరాలు ఉన్నా తక్షణమే తనకు తెలియజేయాలని, గ్రామ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎప్పుడూ ముందుండి సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.సర్పంచ్ విద్యార్థుల పట్ల చూపుతున్న శ్రద్ధను గ్రామస్థులు, తల్లిదండ్రులు అభినందించారు. గ్రామ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు అవసరమైన సహాయం అందించడానికి సర్పంచ్ ముందుకు రావడం సంతోషకరమని వారు తెలిపారు.ఇలాంటి ప్రోత్సాహం



వల్ల విద్యార్థుల్లో చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా దబిర్‌పేట పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు సర్పంచ్ ధనసరి సురేష్ సహకారం కొనసాగుతుందని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

( మీడియా టుడే గరిడేపల్లి)

గరిడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన నమోదు అయింది. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చలికంటి నరేష్ సేకరించిన వివరాల ప్రకారం ఏపీ39టీసీ 3979 నంబర్ గల లారీని కాపా శ్రీనివాస్ తండ్రి శ్రీరాములు ,వయస్సు 62 సంవత్సరాలు, వృత్తి, లారీ డ్రైవర్, నివాసం, ఇంటి నెంబర్ 8-2, కొండపల్లి గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం, విజయవాడ, రాజమండ్రి నుండి పడవ ఎత్తుకొని సుంకేసుల డ్యాం దగ్గర దింపడానికి తీసుకొని వెళుతుండగా గరిడేపల్లి మండల కేంద్రంలోని గుండాల మిట్ట గుండాలమ్మ గుడి వద్ద పడవ రోడ్డు మధ్యలోని సెంట్రల్ లైటింగ్ పోల్ కి తగలగా ,ఈ ప్రమాదంలో రోడ్డుకి అటువైపుగా టీ



ఎస్29జె 3851 నంబర్ వాహనం( ద్విచక్ర వాహనం)పై ప్రయాణిస్తున్న మాలవత్ లక్ష్మా తండ్రి గోప్యా, నివాసం, బెట్టా తండా, పాలకవీడు మండలం. తలపై పడి తలకు తీవ్ర రక్త గాయాలై గాయపడ్డాడు.గాయపడిన వ్యక్తిని వెంటనే స్థానికుల సహాయంతో పోలీసులు హుజూర్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ వైద్యులు చికిత్స అందిస్తున్న సమయంలో గాయాలు తీవ్రముగా ఉండడంతో మాలవత్ లక్ష్మా మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టడం జరిగింది.